# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -47 -15-11-2023 పేజీలు -4. వెల రూ.2/-





## హాయ్ నాన్న స్టిల్ విడుదల

8లో



4 లో

## కాంగ్రెస్ ఫ్రమ్ వంచనగిరి..

### బీజేపీ ఫ్రమ్ వర్ధన్నపేట..నేను పక్కా లోకల్.....

- అండర్ బ్రిడ్జ్ దగ్గర నా ఇల్లు.
- 55ఏండ్లు కాంగ్రెస్ ను నమ్మి గోస పడ్డాం.
- నాకు రాజకీయ జన్మనిచ్చింది శివనగర్.
- అభివృద్ధిలో శివనగర్ ను అద్దంలా మార్చాను.
- అభివృద్ధి చేసి అండగా ఉన్న నన్ను గెలిపించండి.
- ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానేవాళ్ల

## కరెంటు ఊడగొడతాం

- కాంగ్రెస్ విజయభేరి సభల్లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి
- వాళ్లు అన్నల్లో చేరితే ప్రభుత్వంలో ఒక్కరూ మిగలరు.. దొర కాళ్ల కింద తెలంగాణ నలిగిపోతోంది
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాళ్ల కరెంటు ఊడగొడతాం
- బీఆర్ఎస్ మళ్లీ గెలిస్తే నిరుద్యోగులది అడవి బాటే
- దేశమంతా కామారెడ్డి ప్రజల తీర్పు కోసం ఎదురు చూస్తోంది
- కాంగ్రెస్‌ను గెలిపించకపోతే నిజాం పాలన పునరావృతం



వరంగల్/జనగామ/ జనవాహిని కామారెడ్డి: తెలంగాణ సాధన పేరిట అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్‌కు మరోసారి పట్టం గడితే రాష్ట్రంలోని నిరుద్యోగులు అడవి బాట పట్టడం ఖాయమని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఉద్యోగాల కోసం పరీక్షల యుద్ధం చేస్తున్న నిరుద్యోగ యువత దిక్కుతోచక అటవీబాట పట్టే పరిస్థితి వస్తే, నక్సలైట్ ఉద్యమం పునరావృతమైతే.. ఈ ప్రభుత్వంలో ఒక్కరూ మిగిలే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. 1,200 మంది యువత ఆత్మ బలిదానాలకు చలించి కాంగ్రెస్ పార్టీ మిగులు బడ్జెట్‌తో ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందని, కానీ కేసీఆర్ కుటుంబ పాలనలో రాష్ట్రం దోపిడీకి గురైందని ఆరోపించారు. రాష్ట్రం వస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని ముందు వరుసలో ఉండి పోరుసల్పిన నిరుద్యోగులు..తెలంగాణ వచ్చినా ఉద్యోగ నియమాకాలు లేక వయోపరిమితి మించిపోయి, చివరకు పెళ్లిళ్లు కూడా చేసుకోలేని దౌర్భాగ్య పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ పరీక్షల రద్దు, పేపర్‌లీక్‌ల వంటి దుష్పరిణామాలతో ఆత్మస్థైర్యం కోల్పోతున్న నిరుద్యోగులు ఆత్మహత్యల వైపు పయనిస్తున్నారన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించకపోతే నిజాం పాలనను కేసీఆర్ పునరావృతం చేస్తారని ఆరోపించారు. గజ్వేల్ భూములు కొల్లగొట్టి ఇప్పుడు కామారెడ్డికి వస్తున్నారని, దేశమంతా కామారెడ్డి ప్రజల తీర్పు కోసం ఎదురుచూస్తోందని అన్నారు. మంగళవారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్, వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలోని లక్ష్మీపురంలో జరిగిన విజయభేరి సభల్లో, కామారెడ్డి జిల్లాలో పలు కార్నర్ మీటింగుల్లో ఆయన మాట్లాడారు.

- మిగతా 2లో పేజీలో

## పెట్టుబడులకు స్వర్గధామం ఆంధ్రప్రదేశ్

మంత్రి అమర్‌నాథ్




న్యూఢిల్లీ, జనవాహిని త్వరత్‌లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్గధామం అని ఆ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. మంగళవారం ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో 'ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్‌ఫెయిర్ 2023'లో ఆంధ్రప్రదేశ్ పెవిలియన్‌ను ప్రారంభించిన ఆయన, అనంతరం మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ అత్యంత వేగంగా పారిశ్రామిక ప్రగతి సాధిస్తోందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలను ఆకర్షించడానికి అన్ని విధాల ప్రయత్నిస్తోందని, సకల సౌకర్యాలు కల్పించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా 4 సీపోర్టులతో పాటు 10 కొత్త ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం ద్వారా సముద్ర తీర ప్రాంతాభివృద్ధి త్వరితగతిన సాధించేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్రం పర్యాటక రంగంలో అత్యధిక సామర్థ్యాన్ని కలిగి ఉందని వివరించారు. 'వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్' ద్వారా రాష్ట్రంలోని ప్రతి జిల్లా తన ఉనికిని చాటుకుంటోందని వ్యాఖ్యానించారు.



## వేతనాలు రెట్టింపుచేసేది కేసీఆరే

- 100% వచ్చేది బీఆర్ఎస్ సర్కారే
- ఆర్పీలు, వీఏవోల వేతనాలు డబుల్
- ప్రభుత్వ ఉద్యోగులతో సమంగా ఆశా,
- అంగన్‌వాడీలకు పీఆర్సీపెంపు
- ఆటో ట్రాన్స్‌పోర్ట్ బోర్డు ఏర్పాటు
- కాంగ్రెస్, బీజేపీ మధ్య లోపాయికారి స్నేహం
- మంత్రి హరీశ్‌రావు ఫైర్

హైదరాబాద్, నవంబర్ 14 జనవాహిని డిసెంబర్ 3 తర్వాత ఏర్పడే బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్పీలు, వీఏవోల వేతనాలు రెట్టింపు అవుతాయని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆశా, అంగన్‌వాడీలకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పీఆర్ ఇస్తామని స్పష్టం చేశారు. మంగళవారం తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్‌కే ఆధ్వర్యంలో 44 కార్మిక సంఘాలతో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఎవరెన్ని ట్రిక్కులు చేసినా హ్యాట్రిక్ సీఎం కేసీఆరేనని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌ను ఎదుర్కోలేక, కేసీఆర్‌ను తట్టుకోలేక కాంగ్రెస్, బీజేపీ రెండూ లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కార్మికుల పొట్టకొడితే సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ కార్మికుల కడుపులు నింపిందని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జీతాలు పెంచాలని ధర్నా చేస్తే ఇనుప బూట్లు, గుర్రాలతో తొకించిన చరిత్ర కాంగ్రెస్ పాలకులదని గుర్తుచేశారు. కార్మికుల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు పెంచిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశావర్కర్లు, సఫాయి కార్మికులు, హోంగార్డులు, చిరు ఉద్యోగులను అక్కున చేర్చుకొని వారి జీవితాలను బాగుచేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఇప్పటికే వీఏవోల వేతనాలను పెంచామని, మూడోసారి అధికారంలోకి వచ్చాక వారి వేతనాలను రెట్టింపు చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు అవకాశం ఇస్తే మంచినీళ్ల సమస్యను పరిష్కరించుకుండా కన్నీళ్లను మిగిల్చిన దుర్భర చరిత్ర కాంగ్రెస్ పార్టీది కాదా? అని ప్రశ్నించారు.



## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

- మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్

వివరాలు 2లో

## ప్రజాస్వామ్యంలో ఒకే ఒక్క ఆయుధం ఓటు..

- మంచి అభ్యర్థులకు ఓటు వేయకపోతే వచ్చే ఐదేండ్లు శిక్ష అనుభవించాల్సి వస్తది
- ఎలక్షన్లు అనగానే సీటీలు, డప్పులు, అబద్దాలు, అభాండాలు, ఆరోపణలు, గోల్‌మాల్
- 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ ఏం చేసిందనేది విచారించాలి : ముఖ్యమంత్రి కేసీఆర్



పాలకుర్తి,నవంబర్14 జనవాహిని

ప్రజాస్వామ్యంలో ఒకే ఒక్క ఆయుధం ఓటు.. అది మీ తలరాతను మారుస్తది అని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. మంచి అభ్యర్థులకు ఓటు వేయకపోతే వచ్చే ఐదేండ్లు శిక్ష అనుభవించాల్సి వస్తది. మనం వేసే ఓటు మన రాష్ట్రం, నియోజకవర్గం, కుటుంబం యొక్క భవిష్యత్‌ను నిర్ణయిస్తుంది. ఆలవోకగా, నాలుగు డబ్బులు, రెండు సీసాలు ఇచ్చిండని ప్రలోభాలకు గురై ఓటు వేయొద్దు. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు కూర్చుని చర్చించి ఓట్లు వేసినప్పుడే ప్రజలు గెలుస్తారు. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం వచ్చినట్లు అని కేసీఆర్ పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు గడుస్తుంది. కానీ ఈ దేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సినంత పరిణితి రాలేదు. ఎలక్షన్లు అనగానే సీటీలు, డప్పులు, అబద్దాలు, అభాండాలు, ఆరోపణలు, గోల్ మాల్, పిచ్చి పిచ్చి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఎలక్షన్లు చాలాసార్లు వచ్చాయి. చాల మందిని గెలిపించారు. ఇక ఈ 30న ఓట్లు పడుతాయి. 3న లెక్కిస్తారు. అక్కడికి కథ అయిపోతది. ఎన్నికలు వచ్చినప్పుడు పార్టీకి ఒకరు నిలబడుతారు. తప్పకుండా మీరు నిలబడ్డ వ్యక్తుల మంచి చెడ్డా, వాళ్ల ఆలోచన, ఏం పనులు చేస్తారు అని ఆలోచించాలి. అభ్యర్థుల గుణగణాలు చూడాలి. వీటన్నింటి కంటే ముఖ్యమైంది ఒకటి ఉంటది. ఓట్ల కౌంటింగ్ కాగానే అయిపోదు. ఇక్కడ గెలిచే అభ్యర్థి యొక్క రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడుతుంది. ఆ ప్రభుత్వం మంచిదైతే వచ్చే ఐదేండ్లు మంచి జరుగుతది. మంచి ప్రభుత్వం ఏర్పడకపోతే.. ఆగమైపోతం అని కేసీఆర్ అన్నారు.

## బీఆర్ఎస్ పార్టీని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే గెలిపిస్తాయి



2లో

## హమాస్ ఇజ్రాయిల్ మధ్య కుదిరిన డీల్!



టెల్ అవీవ్: జనవాహిని ,ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధంలో కాల్పుల విరమణ జరగనుందా? అంటే అవుననే సంకేతాలు అందుతున్నాయి. హమాస్ ఇజ్రాయిల్ మధ్య డీల్ కుదిరినట్లు సమాచారం. కాల్పుల విరమణ కోసం అంగీకారం దిశగా రెండు వర్గాలు ముందడుగు వేశాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 70 మంది బందీలను విడిచిపెట్టేందుకు హమాస్ సిద్ధమైంది. అంతే సంఖ్యలో తమ జైల్లలో ఉన్న పాలస్తీనా మహిళలు, యువతను విడిచిపెట్టేందుకు ఇజ్రాయిల్ అంగీకరించింది. 5 రోజుల పాటు ఎలాంటి దాడులు చేయబోమని ఇజ్రాయెల్ హామీ ఇ?చ్చినట్లు తెలుస్తోంది. గాజాపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన ఇజ్రాయెల్ కాల్పుల విరమణ పాటించాలని ప్రపంచ దేశాలు ఆకాంక్షించాయి. పాలస్తీనాకు మద్దతుగా ఇరాన్ సహా పశ్చిమాసియా దేశాలు మద్దతు తెలిపాయి. గాజాపై ఇజ్రాయెల్ దాడులను వెంటనే నిలిపివేయాలని హెచ్చరికలు కూడా చేశాయి. యుద్ధాన్ని సద్దుమణిగించేందుకు అమెరికా రంగంలోకి దిగింది.

# దేశంలో కార్తీక సందడి మొదలు

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు

విజయవాడ,నవంబర్14 దేశంలో కార్తీక సందడి మొదలయ్యింది. ఆలయాల్లో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేశారు. కార్తీక మాసం తొలి రోజు కావడంతో విజయవాడ కృష్ణ ఘాట్ వద్ద భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం తొలి రోజు కావడంతో నదీ స్నానాన్ని భక్తులు తరలివచ్చారు. ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రంతో కృష్ణా ఘాట్ మారుమోగుతోంది. కృష్ణానదిలో కార్తీకదీపాలను మహిళలు వదిలారు. కార్తీక మాసం సందర్భంగా భక్తుల రద్దీతో శైవక్షేత్రాలు నిండిపోయాయి. తమ సౌభాగ్యం కోసం, వారి భర్తల యోగక్షేమాల కోసం, మోక్షం పొందేందుకు కార్తీక మాసం నెల రోజుల పాటు విశేషమైన పూజలు చేస్తున్నారు. అందుకే కార్తీక మాసానికి సమానమైన మాసము లేదంటారు. శ్రీ మహావిష్ణువుకు సమానమైన దేవుడు లేడు. వేదముతో సమానమైన శాస్త్రము లేదు గంగతో సమానమైన తీర్థము లేదని అర్థం. కార్తీక మాసం శివుడికి, మహా విష్ణువుకు అత్యంత ప్రీతికరమైనది. కార్తీక పురాణంలో కార్తీక సోమవారం, జ్వాలా తోరణం మహాశివుడి ప్రాముఖ్యతను తెలియజేస్తే బలి పాడ్యమి, ఏకాదశి, క్షీరాబ్ది ద్వాదశి శ్రీ మహావిష్ణువు ప్రాముఖ్యతను స్పష్టంగా తెలియజేస్తాయి. కార్తీక పురాణం లో కూడా మొదటి 15 అధ్యాయాలు ఈశ్వరుడి ప్రాముఖ్యతను, ఆఖరి 15 అధ్యాయాలు శ్రీహరి ప్రాధాన్యతను తెలియజేస్తాయి. ఈ ఏడాది నవంబరు 14మంగళవారం నుంచి కార్తీకమాసం ప్రారంభమవుతుంది డిసెంబరు 13 బుధవారం పోలిస్వర్గంతో కార్తీకమాసం పూర్తవుతుంది. ఏటా దీపావళి మర్నాడే కార్తీకమాసం ప్రారంభమవుతుంది. కానీ ఈ ఏడాది దీపావళి మర్నాడు కాకుండా రెండో రోజు నుంచి కార్తీకమాసం మొదలవుతోంది. సూర్యోదయానికి పాడ్యమి ఉన్న తిథే నెల ప్రారంభానికి సూచన. ఎందుకంటే కార్తీక స్నానాలు చేసేది బ్రహ్మమూహూర్తం లోనే కదా..అందుకే నవంబరు 12 దీపావళి మర్నాడు నవంబరు 13 సోమవారం సూర్యోదయానికి అమావాస్య ఉంది. అందుకే నవంబరు 14 మంగళవారం సూర్యోదయం సమయానికి పాడ్యమి ఉండడంతో ఆ రోజు నుంచి ఆకాశదీపం ప్రారంభమవుతోంది. అంటే నవంబరు 14 మంగళవారం నుంచి కార్తీక మాసం మొదలవుతోంది. 15 బుధవారం యమవిదియ – భగినీహస్త భోజనం, 17 శుక్రవారం నాగుల చవితి, 20 కార్తీకమాసం మొదటి సోమవారం, కార్తావీర్యజయంతి, 22 యాజ్ఞవల్క జయంతి,23 మతత్రయ ఏకాదశి, 24 శుక్రవారం క్షీరాబ్ది ద్వాదశి, నవంబరు 26 ఆదివారం జ్వాలా తోరణం,27 సోమవారం – కార్తీకమాసం రెండో సోమవారం, కార్తీకపూర్ణిమ, డిసెంబరు 4 కార్తీకమాసం మూడో సోమవారం, డిసెంబరు 11 కార్తీకమాసం నాలుగో సోమవారం, డిసెంబరు 13 బుధవారం పోలి స్వర్గంతో ముగుస్తుంది. కార్తీకమాసం నెలరోజులూ అత్యంత నియమనిష్టలతో ఉంటారు. కార్తీమాసం నియమాలు పాటించేవారు కేవలం శాఖాహారం మాత్రమే తీసుకోవాలి. చలిగాలులు పెరిగే సమయం కాబట్టి ఈ నెలలో పేదలకు, అనాథలకు స్వెట్టర్లు, దుప్పట్లు, కంబళ్ళు దానం చేస్తే శివ కేశవుల అనుగ్రహం లభిస్తుంది. దానధర్మాలు గోప్యంగా చేసినవాటికి ఎక్కువ ఫలితాలు ఉంటాయన్నది గుర్తుంచుకోవాలంటారు పండితులు. కార్తీకంలో లైంగిక వాంఛలు పెంచే ఉల్లి, వెల్లుల్లి, మద్యం, మాంసానికి దూరంగా ఉండాలి. కనీసం ఈ నెల రోజులు ఓ నియమంలా పాటిస్తూ పాపపు ఆలోచనలు, ఒకరికి ద్రోహం చేయాలనే ఆలోచనలు మానేయాలి. విశ్వాసం ఉంటే దేవుడిని పూజించండి లేదంటే మానేయండి... దైవదూషణ మాత్రం చేయవద్దు. దీపారాధనలకు తప్ప నువ్వుల నూనె ఇతరత్రా అవసరాలకు ఉపయోగించరాదు. మినుములు తినకూడదు, నలుగుపెట్టుకుని స్నానం చేయకూడదు. కార్తీక వ్రతం పాటించేవారు ఆ వ్రతం చేయని వారి చేతి వంట తినకూడదని పురాణాలు చెబుతున్నాయి. హైదరాబాద్.. నాంపల్లి అగ్ని ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం ప్రకటించారు మంత్రి కేటీఆర్. ప్రమాద స్థలాన్ని మంత్రులు %ఖు=%, తలసాని శ్రీనివాస్ యాదవ్ పరిశీలించారు.ఆ తర్వాత దానిపై మంత్రి కేటీఆర్ స్పందించారు.అగ్ని ప్రమాదం జరిగి ఉండొచ్చన్న కేటీఆర్.. రసాయనాలను భవన సెల్లార్లో నిల్వ ఉంచడం వల్ల ఇది జరిగిందని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నానన్న కేటీఆర్.. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని ప్రభుత్వం తరపున ప్రకటించారు. గాయపడిన వారికి ఉస్మానియా ఆస్పత్రికి తరలించారన్న ఆయన.. అవసరమైతే మెరుగైన వైద్యం అందించాల్సి వస్తే, ప్రైవేట్ ఆస్పత్రికి కూడా తరలిస్తామని అన్నారు.

## బీఆర్ఎస్ పార్టీని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే గెలిపిస్తాయి



హైదరాబాద్,నవంబర్14 : బీఆర్ఎస్ పార్టీని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే గెలిపిస్తాయని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం బేగంపేటలోని దేవిడి, తబేలా, వికార్ నగర్, భగవంతపూర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడిచిన 50 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగాయన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పని చేశారని పేర్కొన్నారు. ఇన్నేండ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ప్రజలు ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలని కోరుకుంటున్నారు. ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ నాయకత్వంలో ఃఖీూ ప్రభుత్వం ఏర్పాటవుతుందని స్పష్టం చేశారు.

## ఓటమి భయంతో కాంగ్రెస్ నేతలు లేనిపోని ఆరోపణలు

ములుగు,నవంబర్14ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజలు నాగజ్యోతికి బ్రహ్మరథం పడుతున్నారని, ఆమెకు వస్తున్న స్పందన చూసి కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క ఓర్వలేకపోతున్నారని చెప్పారు. ఓటమి భయంతో కాంగ్రెస్ నేతలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ములుగులో మాజీ ఎంపీ సీతారాం నాయక్‌తో కలిసి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రతి స్థానంలో కాంగ్రెస్‌ను ఓడగొట్టడమే తమ లక్ష్యమని చెప్పారు. సీతక్కవ వద్ద రేవంత్‌రెడ్డి ఇచ్చిన రూ.50 కోట్లు, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ నుంచి తెచ్చిన వందల కోట్లు సిద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. ఇప్పటికే రూ.50 కోట్లు ములుగుకు వచ్చాయని చెప్పారు. సీతక్క తమ మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వెల్లడించారు. సీతక్క ఆరోపణలపై ఎన్నికల కమిషన్, ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. గత 10 ఏండ్లలో ములుగును ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. ములుగు జిల్లా చేశాం, మెడికల్ కాలేజీ తీసుకొచ్చామన్నారు. కొత్తగా మల్లంపల్లి మండలం, ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు చేశామని చెప్పారు. తాము చేసిన పని చెప్పి ఓట్లు అడుగుతున్నామని స్పష్టం చేశారు. కోవర్టు రాజకీయాలను ఎట్టిపరిస్థితుల్లో సహించేది లేదని తేల్చిచెప్పారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలది భూకబ్జాలు, అవినీతి లొల్లి

### బీజేపీ ఎంపీ బండి సంజయ్

కరీంనగర్,నవంబర్14 : బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలది భూకబ్జాలు, అవినీతి లొల్లి అని బీజేపీ ఎంపీ బండి సంజయ్ అన్నారు. ఇసుక కుప్పలు కన్పిస్తే బీఆర్ఎస్ నేతలు డబ్బులు వసూలు చేస్తున్నారని... ఖాళీ జాగాలు కన్పిస్తే కబ్జాలు చేస్తున్నారన్నారు. యువతను మంత్రి గంగుల కమలాకర్ గంజాయి మత్తులో ముంచుతున్నారన్నారు. బీఆర్ఎస్ నేతలు గల్లీలో తిరుగుతుంటే జనమే నిలదీస్తున్నారన్నారు. ఓట్ల కోసం ఓటుకు రూ.10 వేలు పంచేందుకు సిద్ధమయ్యాడని బండి సంజయ్ పేర్కొన్నారు. లక్ష సెల్ ఫోన్లు పంచేందుకు గంగుల కమలాకర్ సిద్ధమయ్యాడని పేర్కొన్నారు. గంగుల ఓటమి ఖాయమని కేసీఆర్‌కు ఎప్పుడో తెలుసన్నారు. అందుకే ఒవైసీ వద్ద మోకరిల్లి పచ్చజెండా పట్టుకున్నాడన్నారు. భూకబ్జాలు తప్ప కాంగ్రెస్ చేసిందేమిటని బండి సంజయ్ ప్రశ్నించారు. మందికి పుట్టిన పిల్లలను తమ పిల్లలుగా చెప్పుకునే రకం గంగుల అని విమర్శించారు. గంగుల కమలాకర్ మళ్లీ గెలిస్తే జీతాలు, ఫించన్లు రావన్నారు. మా అత్త చనిపోయిందని ఇంటికొస్తే కేసీఆర్, గంగుల కుట్ర చేసి తనను జైలుకు పంపారని బండి సంజయ్ తెలిపారు.

## జిల్లా కలెక్టర్ ఎన్నికల కమిషనర్ చర్యలు తీసుకోవాలి

– మందు విందుతో నాయకులను ఓటర్లను ప్రభావితం చేస్తున్న వైనం...

–బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి :ముఖ్య అనుచరుడు



మేడ్చల్ )కాప్రా జవహర్ నగర్ నవంబర్ 14 (వాస్తవ్ సందేశ్)మందు డబ్బుల తో వేలాదిమంది ఓటర్లను ప్రభావితం పెడుతున్న బీఆర్ఎస్ నాయకులు, జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని ఓ ఫామ్ హౌస్ లో బిఆర్ఎస్, జవహర్ నగర్ ప్రజా ప్రతినిధులు వి%శీ%దు వినోదాలతో మునిగిపోయారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని లక్షల రూపాయల మందును,

బిర్యానీ పొట్లాలతో స్థానికంగా వందలాదిమందికి అందిస్తున్నారు. జవహర్ నగర్ లోని లక్ష్మీనరసింహ కాలనీ సమీపంలో గల ఓ ఫామ్ హౌస్ (మామిడి తో ట) లో ఉదయం నుండి విందు వినోదాలు మొదలయ్యాయి. మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ముఖ్య అనుచరులు, కార్పొరేటర్లు,నేత లతో స్థానిక నాయకులు రహస్యంగా ఓటర్లను వందలాది మందిని తరలించారు. జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారులు వెంటనే స్పందించి మందును స్వాధీనం చేసుకొని వారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం.

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

### – మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్



న్యూఢిల్లీ,నవంబర్14 తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 30న ఎన్నికలు జరుగనున్నాయి. ఈసారి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని అధికార బీఆర్ఎస్ పార్టీ చెబుతుండగా.. ఈ ఎన్నికల్లో గెలిచేది తమ పార్టీనే అని కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇదిలా ఉండలా తెలంగాణలో ఎన్నికలపై మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్ స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉన్నారన్నారు. తెలంగాణలో బీజేపీతో కలిసి పోటీ చేస్తూ పవన్ కళ్యాణ్ తప్పు చేశారన్నారు. తెలంగాణలో బీజేపీ, పవన్ కళ్యాణ్ కలిసి పోటీ చేసినా ఇద్దరికి వచ్చేది 5 సీట్లే అని అన్నారు. తెలంగాణలో ఎన్టీఆర్ పోటీ చేసినా గెలవరన్నారు. ఏపీలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అనుకుంటున్నారని.. కానీ తమ పార్టీ నేతలే ప్రజలను ఓట్లు అడగడం లేదని మాజీ కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు. చింతామోహన్ ఇంకా మాట్లాడుతూ బీజేపీ అధికారం కోసం ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్లు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఎస్సీవర్గీకరణ అంశం కోర్టు పరిధిలో ఉందని.. కోర్టు నిర్ణయిస్తుందని తెలిపారు. హైదరాబాద్‌లో మోడీ చేసిన ప్రసంగం తనకు నచ్చలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీలకు ఏమీ చేయలేదన్న మోడీ మాటలు బాధించాయన్నారు. కృష్ణా జిల్లా ఎస్సీల వల్ల గాంధీకి సౌత్ ఆఫ్రికాలో గుర్తింపు వచ్చిందని తెలిపారు. భారత్‌లో అంటరానితనం ఉందని గాంధీకి తెలిపింది ఎస్సీలు అని.. దేశ స్వతంత్రం, అంటరానితనం గురించి గాంధీ పోరాడారని చెప్పుకొచ్చారు. ఒకప్పటి ఎస్సీలు కాంగ్రెస్ పార్టీ వల్ల ఇప్పుడు దళితులు అయ్యారన్నారు. నెహ్రూ, అంబేద్కర్‌కు మంచి సంబంధాలు ఉండేవని.. అంబేద్కర్ రాజ్యాంగ రూపక్త కావడానికి కాంగ్రెస్ పార్టీ కారణమన్నారు. రాజ్యాంగ రూపకర్తగా రెండు సార్లు అంబేద్కర్ రాజీనామా చేస్తే దాన్ని నెహ్రూ తిరస్కరించారని గుర్తుచేశారు. ఎస్సీలకు 12 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందన్నారు. దేశానికి మొదటి రాష్ట్రపతి విజయవాడకి చెందిన దళితుడు చక్రయ్యను చేయాలని గాంధీ భావించారని.. కానీ ఆయన చనిపోవడంతో అది జరగలేదన్నారు. బీజేపీ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలకు ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. మోడీ అదానీ, అంబానీలకే అన్ని చేస్తున్నారని మండిపడ్డారు. యూపీలో దళితుల్లో అనేక వర్గాలు ఉన్నాయని.. ఎవరికి ఎంత శాతం రిజర్వేషన్లు కల్పిస్తారని అడిగారు. ఓట్ల కోసం మోడీ చేస్తున్న ప్రసంగాలను ఖండిస్తున్నానన్నారు. 75 ఏళ్లలో రాజకీయాల్లో బతికి ఉన్నది ఇందిరాగాంధీ మాత్రమే అని అన్నారు. "జగన్ పాలన బాగుంటుంది అనుకున్నాను.. కానీ ఆయన డీలా పడ్డారు. నా మిత్రుడు కుమారుడు బాగా చేస్తాడు అనుకున్నా" అని చింతామోహన్ వ్యాఖ్యలు చేశారు.

## ఆంధ్రోళ్లు ఢిల్లీ పార్టీలతో కుమ్మక్కై తెలంగాణను మళ్లీ దోచుకునేందుకు సిద్ధం

కరీంనగర్,నవంబర్14ఆంధ్రోళ్లు ఢిల్లీ పార్టీలతో కుమ్మక్కై తెలంగాణను మళ్లీ దోచుకునేందుకు సిద్ధమయ్యారని.. ఆంధ్రోళ్లకు మనకు జరిగే యుద్ధమే ఈ ఎన్నిక అని బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. జిల్లాలోని కొత్తపల్లి మండలం మల్కాపూర్, లక్ష్మీపూర్ గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లోని గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించిన మంత్రి గంగుల తాను చేసిన అభివృద్ధి పనులు? తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు వివరించి మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌ను గెలిపిస్తే ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఒక్క రోజు కూడా గ్రామాల ముఖం చూడనటువంటు వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే చేసేదేమీ ఉండదని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ దొంగలకు ఓటు వేసి పవిత్రమైన ఓటును వృధా చేసు కోవద్దన్నారు.

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కేసీఆర్ చేతుల్లోనే సుభిక్షంగా ఉంటుందని..మోసపోతే గొసపడక తప్పదని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు దొంగలు..మోసగాళ్లు అని వారి పట్ల తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. తనకు ఓటు వేసి గెలిపించి ఐదు సంవత్సరాలు సేవ చేసుకొనే భాగ్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి శ్రీలత, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాసరపుఉప సర్పంచ్ కాసారపు గణేష్ గౌడ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగాధర లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.


## బజార్‌ఘాట్ అగ్ని ప్రమాద ఘటనపై పోలీసుల దర్యాప్తు

### మరోసారి క్లూస్ టీం.. ఫోరెన్సిక్ టీం ఆధారాల సేకరణ

హైదరాబాద్,నవంబర్14 : బజార్‌ఘాట్ అగ్ని ప్రమాద ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఘటనాస్థలంలో మరోసారి క్లూస్ టీం.. ఫోరెన్సిక్ టీం.. ఎంటరై ఆధారాలు సేకరిస్తున్నాయి. రోడ్డుపై ఆయిల్ పారుతూ ఉండడంతో జీహెచ్ఎంసీ సిబ్బంది మట్టి పోసింది. బిల్డింగ్‌లోని మిగిలిన ఆయిల్ డ్రమ్ములను జీహెచ్ఎంసీబయటకి తరలించింది. మరోవైపు బిల్డింగ్ పటిష్టతను జేఎన్‌టీయూ బృందం పరిశీలించనుంది. అగ్నిప్రమాదం జరిగిన అపార్ట్‌మెంటుకు దగ్గరలో రమేష్ జైస్వాల్ షాప్ ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. షాప్‌లో రికార్డులను తనిఖీ చేయడంతోపాటు కార్యకలాపాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

## ఆ రెండు పార్టీలకు వారి కుటుంబాల మేలే ముఖ్యం

### ప్రజల కష్టాల పట్టవు : బీజేపీ ఎంపీ లక్ష్మణ్



హైదరాబాద్, నవంబర్14 బీఆర్ఎస్ అంటే కేసీఆర్ ఫ్యామిలీ వికాస్ అని.. కాంగ్రెస్ అంటే గాంధీ ఫ్యామిలీ వికాస్ అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శలు గుప్పించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ కుటుంబ ప్రయోజనాల కోసం తప్పితే ఈ రెండు పార్టీలు ప్రజల మంచి కోరదన్నారు. కేసీఆర్‌కు సీఎంగా అవకాశం ఇస్తే అడుక్కునే పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. బై ఎలక్షన్ వస్తే కుర్చీ అక్కడే వేసుకున్న కేసీఆర్ ఆ తర్వాత ముఖం చాటేశారన్నారు. ఇప్పుడు హెలికాప్టర్ వేసుకుని వేట కుక్కల్లాగా ఓట్లు అడుక్కుంటున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని పరిస్థితిలో బీఆర్ఎస్ సర్కార్ ఉందన్నారు. "అంటే ఆగడు.. పంటే లేవడు" అంటూ ఎద్దేవా చేశారు. 10 ఏండ్లలో చేయని అభివృద్ధి 10 రోజుల్లో చేస్తారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ఫక్తు రాజకీయాలతో తెలంగాణ ఆగమవుతోందన్నారు. కాంగ్రెస్ 70 ఏండ్లు అధికారంలో ఉండి గరీబ్ హటావో.. ఇందిరమ్మ ఇండ్లు అని నినాదాకే పరిమితమైందన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై కోడి గుడ్డు మీద ఈకలు పీకినట్లు కాంగ్రెస్, బీఆర్ఎస్ పరిస్థితి మారిందని వ్యాఖ్యలు చేశారు. ఈ రెండు పార్టీల డీఎన్ఏ అవినీతి మాత్రమే అని అన్నారు. పూటకో అవినీతికి పాల్పడుతున్నాయని ఎంపీ ఆరోపించారు.సౌభాగ్యలక్ష్మి సంగతి కొత్త పథకం సరే.. గతంలోని నిరుద్యోగ భృతి ఏమైందని నిలదీశారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే వారికి వంత పాడే పార్టీ మజ్లీస్ అని.. వీరంతా తోడు దొంగలు.. గజ దొంగలన్నారు. తమది పీపుల్స్ మేనిఫెస్టో అని చెప్పుకొచ్చారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీజేపీ మేనిఫెస్టో ఉంటుందని తెలిపారు. ఇతర పార్టీల్లాగా అమలుకు సాధ్యం కాని హామీలు తాము పొందుపరచలేదన్నారు. పార్టీ నుంచి ఇతర పార్టీలకు వెళ్ళొద్దని కోరుకుంటున్నానని.. కానీ వారి వ్యక్తిగత అవసరాల కోసం వెళ్తే తాము చేసేదేముందని అన్నారు. బీఆర్ఎస్ మోసం చేయడం వల్ల విజయశాంతి బీజేపీకి వచ్చారని.. మళ్ళీ అక్కడికే వెళ్తారని అనుకోవడం లేదని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాళ్ల కరెంటు ఊడగొడతాం

(మొదటి పేజి (తరువాయి)

మీ కరెంట్ ఊడగొడతాం..ఫ్యూజులే ఉండవు

'త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ దొర కాళ్ల కింద నలిగిపోతోంది, నీళ్లు, నిధులు, నియామకాలు అని తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చెప్పిండు. కానీ కాళేశ్వరం పూర్తి కాకముందే మేడిగడ్డ కుంగింది, అన్నారం పగిలింది, సుందిళ్లకు దిక్కులేదు. లక్ష కోట్లు దిగమింగి పేక మేడలు కట్టిండు. నిజంగా ప్రమాదంతోనే ప్రాజెక్టు కూలితే ప్రజలకు ఎందుకు చూపించవు? కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కేసీఆర్ అంటుండు. మూడోసారి మాకు అవకాశం ఇవ్వండి.. మా మనడిని మంత్రి చేసేది ఉందని అంటుండు.. బిడ్డా కాంగ్రెస్ రాగానే నీతో పాటు కేటీఆర్, హరీశ్, సంతోష్, దయాకర్‌రావు, కవితారావుల కరెంట్ ఊడగొడతాం...మీకు ఫ్యూజ్‌లే ఉండవు.మీ మోటార్లు కాలుతాయ్.. మీ ట్రాన్స్‌ఫార్మర్లు పేలుతాయ్..' అని రేవంత్ వ్యాఖ్యానించారు.

# పొన్నం ప్రచార యాత్రకు గ్రామ గ్రామాన పోటెత్తిన జనం

హుస్నాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా బీసీ బిడ్డగా వస్తున్న ఆదరించి గెలిపించండి

(హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు )

సోనియమ్మ ఇచ్చిన తెలంగాణలో ఆరు గ్యారంటీ కార్డులు అమలు చేయడం జరుగుతుంది

చిగురుమామిడి మండలంలో పలు గ్రామాల నుండి ప్రచారానికి పెద్ద ఎత్తున హాజరవుతున్న కార్యకర్తలు ప్రజలు

ప్రతి గ్రామానికి 5 లక్షల రూపాయల ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం

ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్





హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ చిగురుమామిడి మండలంలోని రేకొండ బొమ్మనపల్లి ఉల్లంపల్లి కొండాపూర్ సుందరగిరి నవాబుపేట గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రామిసరీ నోటు రాసి ఇచ్చినట్టుగా మీకు ఆరు గ్యారెంటీ కార్డులు సంతకాలు చేసి ఇస్తున్నాం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 500 కే సిలిండరు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రతినెల మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2500 రూపాయల ఆర్థిక సహాయం అలాగే రైతు భరోసా కింద పత్తి రైతు కుటుంబానికి కౌలు రైతులకు పదిహేను వేల రూపాయలు వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ గృహ జ్యోతి కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇందిరమ్మ ఇండ్ల కింద పత్తి నిరుపేద కుటుంబానికి 5 లక్షలు రూపాయలు స్థలం లేని వారికి ఇంటి స్థలము విద్యార్థులకు విద్యా భరోసా కార్డు చేయూత పథకం కింద నాలుగు వేల రూపాయలు పెన్షన్ రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా కింద పది లక్షల బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని గత పది ఏళ్ల కాలంలో తెలంగాణ మరింత వెనుకబడిందని మీ గ్రామాల్లో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎన్ని వచ్చాయి రేషన్ కార్డులు ఇవ్వలేదు దళిత బంధు వచ్చిందా బీసీ బందు వచ్చినయా రైతు రుణమాఫీ ఒక్కసారి అయ్యిందా ప్రతి ఇంటికి ఉద్యోగం వచ్చిందా 57 సంవత్సరాలకు పెన్షన్ వచ్చిందా దళితులకు మూడెకరాల భూమి వచ్చిందా తెలంగాణ రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయి ఉద్యోగాలు ఇచ్చాడా గౌరవెల్లి రిజర్వాయర్ నీళ్లు మీకు వచ్చాయా గౌరవెల్లి రిజర్వాయర్ కాదు ఉన్న కాలేశ్వరం ప్రాజెక్టు పనిచేయదని ఢిల్లీ నుండి వచ్చిన అధికారులు చెప్పి వెళ్లారు లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మన డబ్బులను కాలేశ్వరం ప్రాజెక్టు పేరు చెప్పి పనికిరాని కూలిపోయే ప్రాజెక్టులను కట్టి డబ్బులను వృధా చేయడం జరిగింది. 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇస్తామని మేము చెప్పినంక అర్రాస్ పాట లెక్క పదేళ్లు పరిపాలన చేసి ఇప్పుడు 400 కి గ్యాస్ సిలిండర్ ఇస్తానని చెప్తే ఏ తల్లి నమ్మదని అన్నారు కారుకు ఫంక్షర్ అయింది కారు షెడ్డుకు పంపాలని అన్నారు. కర్ణాటకలో అమలవుతున్నా ఆర్టీసీ బస్సులో ప్రయాణం ఉచితంగా మన తెలంగాణలో కూడా ఆడబిడ్డలకు ఉచితంగా ప్రయాణం చేయడానికి సోనియమ్మ హామీ ఇచ్చింది అన్నారు కర్ణాటక తెలంగాణలో ఆడబిడ్డలదరూ ఉచితంగా ప్రయాణం చేయవచ్చు అన్నారు. చాలా గ్రామాల్లో రోడ్లు లేక పెన్షన్లు లేక రేషన్ కార్డు లేక ఉండడానికి నిలువ నీడ లేక చాలా సమస్యలతో ఉన్నారని మేడిపండు పైకి ఎర్రగా కనపడ్డ లోపల పురుగులు ఉన్నట్లుగా తెలంగాణ పైకి ధనిక రాష్ట్రంగా చూపిస్తూ ప్రజలను మాయ మాటలు చెబుతూ గారెడి విద్యలు చేస్తూ మోసగిస్తున్నాడని ఇక మీ ఆటలు సాగవు మీ కారు షెడ్డు కు వెళ్లక తప్పదు హుస్నాబాద్ లో కాంగ్రెస్ జెండా ఎగరక తప్పదు అని అన్నారు కాంగ్రెస్ అభ్యర్థిగా బీసీ బిడ్డగా హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలందరూ నన్ను ఆదరించి చేతి గుర్తుపై ఓటు వేసి నన్ను గెలిపించగలరని ఎల్లవేళలా ఎప్పుడైనా మీ వెంటే ఉంటానని చెప్పినారు. ఇట్టి ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి సిద్దిపేట సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ సిపిఐ మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సృజన్ కుమార్ బాయిని అశోక్ సిపిఐ జిల్లా నాయకులు చాడ శ్రీధర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టమల్ల రవీందర్ జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత సిపిఐ రేకొండ గ్రామ శాఖ కార్యదర్శి బోయిని పటేల్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# రుణ మాఫీ పేరుతో రైతులను ముంచింది కేసీఆర్ ప్రభుత్వం

బీజేపీ కామారెడ్డి అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి







కామారెడ్డి నవంబర్ 14 (జనవాహిణి)అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి నియోజకవర్గంలోని బిబిపెట మండలం జనగామ గ్రామంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నబీజేపీ కామారెడ్డి అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.ఈ సందర్భంగా బీజేపీ కామారెడ్డి అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోది నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రైతులకు సబ్సిడీలో యూరియా ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం అని, పండిన పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేసేది కేంద్ర ప్రభుత్వం అని, రైతులకు ఉపయోగపడే ఫసల్ భీమా పథకం పెట్టింది కేంద్ర ప్రభుత్వం అని కానీ రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ భీమా యోజన తెలంగాణలో అమలు చేయడం లేదనీ,

రుణ మాఫీ పేరుతో రైతులను ముంచింది కెసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. ఒక్క అవకాశం బీజేపీ కి ఇస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు.

# బీజేపీ పాలనలో ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుంది

- భారత్ నీ విశ్వగురువుగా చేయడమే బీజేపీ లక్ష్యం
- బీజేపీ కామారెడ్డి అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి







కామారెడ్డి నవంబర్ 14 (జనవాహిణి) కామారెడ్డి నియోజకవర్గం పాల్వంచ మండలం బండ రామేశ్వర పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ సందర్భంగా బీజేపీ కామారెడ్డి అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని, కరోనా లాంటి విపత్తును సమర్థవంతంగా ఎదుర్కోన్నది మోదీ సర్కారు అని కొనియాడారు. దేశ ప్రజలందరికి ఉచితంగా వ్యాక్సిన్ ఇవ్వడమే కాకుండా ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి భారత్ ఎదిగిందనీ గుర్తు చేశారు. బీజేపీ పాలనలో ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుందనీ , భారత్ నీ విశ్వగురువుగా చేయడమే బీజేపీ లక్ష్యం అని అన్నారు.

# అభివృద్ధి కి పట్టం కట్టండి

రోహిత్ రెడ్డికి మరో అవకాశం ఇవ్వండి

జడ్పీటీసీ ప్రమోదీని దేవి



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 14 తాండూర్ ఎమ్మెల్యే గా తన కుమారుడు పైలెట్ రోహిత్ రెడ్డికి మరో అవకాశం ఇవ్వాలని వికారాబాద్ జడ్పిటీసీ ప్రమోదీని దేవి ఓటర్లను కోరారు. మంగళవారం బషీరాబాద్ మండల కేంద్రం టాకీ తాండా లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే గా తన కుమారుడికి మళ్ళీ అవకాశం ఇచ్చి గెలిపిస్తే బషీరాబాద్ ను మరింత అభివృద్ధి చేసి చుపిస్తామని అన్నారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే సంక్షేమ పథకాలు అన్ని కట్ అవుతాయని అందుకే మళ్ళీ రోహిత్ రెడ్డిని ఎమ్మెల్యే గా గెలిపియలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజు పటేల్, వెంకట్ రాం రెడ్డి, రజాక్ తదితరులు ఉన్నారు.

## కోనసాగుతున్న చేరికలు

జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 14ఈ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ గ్రామాలలో కార్యకర్తలు పాల్గొని ప్రచారం చేయడం జరిగింది కోర్విచెడ్ గ్రామం నుండి యువకులు చేరడం జరిగింది వారిని విఠల్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఇందులో రాంరెడ్డి,రాజు, ఎం లక్ష్మన్, నరేందర్ రెడ్డి, అంజీ,నర్సింలు , అలాగే క్యాధిర గ్రామంలో కూడా బిఆర్ఎస్ తరపున ప్రచారం నిర్వహించారు అందులో జీ.శ్రీనివాస్, పట్నం అర్జున్, ఎం.శ్రీనివాస్, బి. భీమప్పా,పెద్ద శివప్ప పాల్గోని మళ్ళీ రోహిత్ రెడ్డి నే ఎమ్మెల్యే గా గెలిపించాలని గడప గడప తిరిగి ప్రచారం చేయడం జరిగింది

# నంద్యాల పట్టణంలో కార్తీక శోభ..

ప్రథమనందీశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ..





నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14. జనవాహిని న్యూస్. నేటి నుండి కార్తీక మాసం ప్రారంభం అయ్యింది. నంద్యాల పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రాలు కార్తీక శోభను సంతరించు కున్నాయి. పట్టణంలోని కేదారే శ్వర సమేత ప్రథమనం దీశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ ముం దే స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏక వార రుద్రాభిషేకం, అమ్మవారికి అర్చనలు నిర్వహించారు. కార్తీక మాసం పురస్కరించుకొని ఆలయానికి ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాష హాజరయ్యారు. వీరికి దేవాదాయశాఖ అధికారులు పూర్ణకుంభంతో శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్చారణలతో స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఎంపీ, ఎమ్మెల్యే ఎమ్మెల్సీలకు ఆశీర్వచనాలు అందజేశారు. దేవాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొని భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఆలయ ఈఓ, ధర్మకర్త మండలి సభ్యులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. కార్తీక మాసం మొదలుకొని డిసెంబర్ 14వ తేది వరకు భక్తులకు అన్నదానం నిర్వహించడం జరుగుతుందని, ఈ మహత్తర కార్యక్రమానికి దాతలు, భక్తులు సహకారం అందించాలని కోరారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగుకుండా ధర్మకర్తలు మండలి, ఈఓ ఆద్వర్యంలో అన్ని ఏర్పాట్లను చేపట్టడం జరిగిందన్నారు. భక్తులు స్వామి, అమ్మవారిని దర్శించుకొని కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు కోరారు.

# ప్రజల సంక్షేమమే జగనన్న లక్ష్యం..

– శ్రీరాములు వైసీపీ వార్డు ఇన్ చార్జ్.





నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14. జనవాహిని న్యూస్.సంక్షేమమే జగనన్న లక్ష్యం అని పొన్నాపురం కౌన్సిలర్ నారాయణమ్మ, వైసీపీ ఇన్ చార్జ్ శ్రీరాములు పేర్కొన్నారు. మంగళవారం పొన్నాపురం సచివాలయ 2 లో వైసీపీ శ్రీరాములు అధ్యక్షతనతో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ కు జగన్ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్ జగన్) కార్యక్రమంకు మేష్మ పీడీ భాస్కర్ రెడ్డి హజరు అయ్యారు. ముందుగా సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు,నాయకులు,కార్యకర్త తో కలిసి 2వ సచివాలయంకు చేరుకొని డిబిటి – నాన్ డిబిటి ద్వారా అందిస్తున్న నవరత్నాల పథకాల అమలు సంబంధించిన డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించిన అనంతరం వైయస్సార్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన వైయస్సార్సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న పాలనా వ్యత్యాసంను వివరిస్తూ మళ్ళీ ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే అనే విషయాన్ని వివరిస్తూ వైకాపా ముఖ్య నాయకులు,సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు,వాలింటర్లతో కలిసి గృహాలను సందర్శించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు,కార్యకర్తలు,వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## ప్రపంచ డయాబెటిక్ దినోత్సవం సందర్భంగా ప్రజా అవగాహన కరపత్రాలు విడుదల చేస్తున్న ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వసుధ, డాక్టర్ పనిల్ ,పట్టణ వైద్యులు నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రపంచ డయాబెటిక్ దినోత్సవం



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14. జనవాహిని న్యూస్.
మంగళవారం ప్రపంచ డయాబెటిక్ దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ వసుధ అధ్యక్షతన,కార్యదర్శి డాక్టర్ పనిల్ నిర్వహణలో మధుమణి సమావేశ భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని షుగర్ వ్యాధి గురించి ప్రజా అవగాహన కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా షుగర్ వ్యాధి గురించి ఎలా వస్తుంది,ఎవరికి రావచ్చు,వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన వైద్యం జాగ్రత్తలు, షుగర్ వ్యాధి వలన ఉత్పన్నమయ్యే సమస్యలు వాటికి నివారణ మార్గాలు,గర్భిణీ స్త్రీలలో వచ్చే షుగర్ వ్యాధి,చిన్నపిల్లలలో వచ్చే షుగర్ వ్యాధి తదితర విషయాలపై షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ సోమశేఖర్ రెడ్డి,డాక్టర్ శైలజ,డాక్టర్ స్ఫూర్తి,చెవి ముక్కు గొంతు నిపుణులు డాక్టర్ మధుసూదనరావు,మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ కల్పన, డాక్టర్ సరిత,డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద,చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ సురేంద్ర నాథ్ రెడ్డి,న్యూట్రిషన్ స్పెషలిస్ట్ తేజస్విని వివరించారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని పట్టణాలలో నగరాలలో,డయాబెటిక్ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నారని,షుగర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండడం అవసరమని అన్నారు. షుగర్ వ్యాధి అదుపులో ఉంచుకుంటే ఏ ఇబ్బందులు తలెత్తవని,షుగర్ వ్యాధి పై సరైన నియంత్రణ లేకపోతే సమస్యలు ఉత్పన్నమవుతాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ పెసల సునీత, డాక్టర్ బండి భరత్ కుమార్ రెడ్డి ,డాక్టర్ దీపక్, డాక్టర్ లలిత పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం సందర్భంగా పురపాలక పాఠశాలకు క్రీడా పరికరాలు అందిస్తున్న నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు.

**నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం..!**



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14. జనవాహిని న్యూస్. మంగళవారం భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా నిర్వహించే జాతీయ బాలల దినోత్సవం పురస్కరించుకొని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కేఎన్ఎం పురపాలక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ యువ సభ్యుల సౌజన్యంతో పదివేల రూపాయల విలువచేసే క్రీడా పరికరాలు పంపిణీ చేశారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు అసదుల్లా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ సహదేవుడు సహదేవుడు, ఉపాధ్యక్షులు కూర ప్రసాద్, కార్యదర్శి సోమేశుల నాగరాజు కోశాధికారి మామిళ్ళ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి, పురపాలక పాఠశాల స్థల దాత కాదర్ బాద్ నరసింగరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ డాక్టర్ సహదేవుడు డాక్టర్ అసదుల్లా మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ గురించి బాలల దినోత్సవ ప్రాధాన్యత గురించి వివరించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యాభ్యాసం కొనసాగించాలని క్రమశిక్షణతో మెలగాలని చదువుతోపాటు క్రీడలలో కూడా పాల్గొని శారీరిక దారుఢ్యం, మానసిక స్థైర్యం పెంపొందించుకోవాలని చెప్పారు.లయన్స్ సభ్యులు భవనాసి నాగ మహేష్ కసెట్టి చంద్రశేఖర్, కూరా ప్రసాద్, రాజ్ పవన్, సందీప్, డాక్టర్ శ్రవణ్, కిషోర్, మామిళ్ళ పవన్, బొగ్గరపు పవన్,ఆడిటర్ భరత్, రత్నకుమార్, సాయి మనోజ్, రాఘవ సుహాస్, ఉపేంద్ర నాథ్ రెడ్డి, ఆరవేటి రఘు, శివ సాయి క్రీడా పరికరాల కొనుగోలుకు ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్, రవికుమార్, ఉపాధ్యాయ కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, లయన్స్ సభ్యులు కిషోర్, రత్న కుమార్, మామిళ్ళ పవన్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన బి ఆర్ ఎస్ పార్టీ వార్డు సభ్యురాలు



(హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు )చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన ఆరో వార్డు సభ్యురాలు కేతిరెడ్డి సరిత హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించాలని ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు ఆరు గ్యారెంటీ స్కీములు ప్రజలు మెచ్చదగినవి ఉన్నాయని దాని ద్వారా ప్రజలకు మంచి జరుగుతుందని ఈ సందర్భంగా వారు జ్ఞాపకం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్ణ కొండారెడ్డి వర్ణ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బాల అకాడమీ రవీంద్ర పాఠశాలలో ఘనంగా జరుపుకున్న బాలల దినోత్సవ వేడుకలు..!





నంద్యాల ప్రతినిధి. నవంబర్ 14. జనవాహిని న్యూస్.బాల అకాడమీ రవీంద్ర పాఠశాలలో బాలల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎం.జి.వి. రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత మరియు పాఠశాల సలహాదారి అయిన కామేశ్వరి మేడం పాల్గొని నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ నెహ్రూ గారికి చిన్న పిల్లలంటే ఎంతో ఇష్టమని ఆయన వారి గురించి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. చిన్నారి చేతులు పనులు చేసి అలసిపోకూడదని వారు బాగా చదివి మంచి పౌరులుగా మెలగాలని వారి ఆశయం అని తెలియజేశారు. ప్రిన్సిపల్ మాధవీలత మేడం మాట్లాడుతూ పండిట్. జవహర్ లాల్ నెహ్రూ గారు మన భారతదేశానికి మొదటి ప్రధాని అని వారు మహాత్మా గాంధీ అడుగుజాడలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశారని తెలిపారు. నెహ్రూ గారు బారిష్టర్ పట్టభద్రుడు కానీ ఆయనకి ప్రజాసేవ చేయాలని బలమైన కోరిక వల్ల రాజకీయాలలోని ప్రవేశించి ప్రజాసేవ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలువైన మాటలను మననం చేశారు. సమయానికి కొలమానం సంవత్సరాలు గడిచిపోవడం కాదు, ఆ కాలంలో మనం ఏం సాధించామనేది ముఖ్యం. మితిమీరిన విశ్రాంతి అన్ని విధాల అనర్థం. పనిని అభిమానించడం మొదలుపెడితే విజయం దానంతటదే వస్తుంది. లక్ష్యాన్ని సాధించలేని జ్ఞానం నిరుపయోగమైంది. పరాయి వాళ్ళ దివ్య సౌధాలలో జీవించడం కన్నా సొంతదైన పూరి గుడిసెలో నివసించడం మిన్న. ఇంత మంచి మాటలు చెప్పినా ఆయనను ఎప్పటికీ గుండెలలో నిలుపుకోవాలని తెలిపారు.ముఖ్య అతిథి అయిన కామేశ్వరి మేడం మాట్లాడుతూ చాలా విలువైనది అలాంటి బాలల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు బాలలంటే చాలా ఇష్టపడే నెహ్రూ మరియు బాలలచే "చాచాజీ" అని పిలవబడిన నెహ్రూ గారి జన్మదినమును మనమందరము బాలల దినోత్సవం గా జరుపుకోవడం జరిగినది అని తెలియజేశారు. విద్యార్థులకు ఆనందోత్సాహాలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలు ఆనందోత్సాహంలో తేలియాడారు ప్రిన్సిపల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులని అభినందించి, వారికి మిఠాయిలు పంచిపెట్టారు. ఆటలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

# గౌరవెల్లి ప్రాజెక్టుకు ఎవరు అడ్డంపడ్డారని పూర్తి చేయలేదు?

**పొన్నం ప్రభాకర్**



( జనవాహిణి స్టాఫర్ చిట్యాల భానుబాబు )అసమర్థత ఎమ్మెల్యే వల్లే... అభివృద్ధికి నోచుకోని హుస్నాబాద్ నియోజకవర్గంగౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిచేస్తే ఎవరు అడ్డుకున్నారని, ఎందుకు పూర్తి చేయలేక పోయారని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పొన్నం మంగళవారం చిగురుమామిడి మండలంలోని రేకొండ, బొమ్మనపల్లి, ఉల్లంపల్లి, కొండా పూర్, సుందర గిరి, నవాబు పేట్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీ శ్రేణులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి సిఎం వైఎస్ రాజ శేఖర్ రెడ్డి ఈ ప్రాంత రైతాంగ సమస్యలు తీర్చేందుకు, వారి గుండె లబ్ డబ్ లబ్ డబ్ కు అనే బదులు, వరద నీటి కాలువ అని కొట్టుకుంటుందని, గౌర వెల్లి ప్రాజెక్టు కు శంకుస్థాపన చేసి 70% పూర్తిచేస్తే, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో స్థానిక అసమర్థత ఎమ్మెల్యే ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రేషన్ కార్డు పై 9 రకాల సరుకులు ఇచ్చిందని, ఇప్పటి ప్రభుత్వం రేషన్ కార్డుపై వచ్చే చక్కెర, కిరోసిన్లను ఇవ్వడం అపడం తో పేదవాడు తీవ్ర ఇక్కట్లు పడుతున్నాడని అన్నారు.రైతు ఋణ మాఫీ చేసింది, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చింది, ఫి రీయింబర్స్ మెంట్ చేసింది, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేద వాళ్ళ ప్రాణాలు కాపాడింది కాంగ్రెస్ పార్టీ అని పొన్నం అన్నారు. ఇక్కడి మాజీ ఎమ్మెల్యే లు అయిన దేశిని చిన మల్లయ్య, బొమ్మ వెంకన్న, చాడ వెంకట్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి ల హయాం లో జరిగిన అభివృద్ధి తప్ప టిఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి శూన్యమని పొన్నం అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నేరవర్చబోయే ఆరు గ్యారెంటీ పథకాలను పొన్నం ప్రజలకు వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూ. 2500 ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వబడుతుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకం, గృహ జ్యోతి, యువ వికాసం పథకాల గూర్చి వివరించారు. పేద వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షల సాయం చేస్తుందని తెలిపారు. వృద్ధులకు రూ. 4 వేల చేయూత ఫించన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నంతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి, సిపిఐ నాయకులు చాడ శ్రీధర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బోయిని అశోక్, బోయిని సృజన్, మాజీ జెడ్పిటిసి అందె స్వామి, గూడెం లక్ష్మి

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టిమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిదులు ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, దాసరి ప్రవీణ్ కుమార్ నేత, ఠాకూర్ నరేందర్ సింగ్, షాబొద్దీన్, కాంతాళ మహిపాల్ రెడ్డి, మేకల పరశురాములు, బోయిని వేణు, పూదరి వేణు గోపాల్, గాదె పాక సునీల్, మాచమల్ల రమణయ్య, కాన వేని శివ కుమార్, ఎనగందుల లక్ష్మణ్, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, వడియాల సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ, సిపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొన్నం అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించు కోవాలి



,...మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో సిపి రెమ రాజేశ్వరి, డిసిపి రామ్నాథ్ ఆదేశాల మేరకు కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యం పల్లి గ్రామం నుండి కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధి వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఓటరు తన ఓటుని స్వేచ్ఛగా వేసే హక్కు ఉంటుందని ఓటర్ ని ఎవరు భయాందోళనకు గురి చేసిన లేదా తమ పార్టీకే ఓటు వేయమని ఎవరైనా ఇబ్బందులకు గురిచేయకుండా ఉండడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీసులు కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తు గడప గడపకు నాయకులు,కార్యకర్తలు



14-11-2023ఆత్మకూర్(ఎం) నవంబర్ 14 ఆలేరు నియోజకవర్గ బీర్ల ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపే లక్ష్యంగా పల్లెర్ల గ్రామంలో గడప గడపకు తిరుగుతు హస్తం గుర్తుకు ఓటు వేసి బీర్ల ఐలయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల గురించి ముఖ్యంగా మహిళలకు ప్రతినెల 2500 మీయొక్క ఖాతాలో జమ చేయబడుతుందని ప్రతి మహిళకి అదేవిధంగా గ్యాస్ 500 రూపాయలకే అందించనున్నదని మహిళలందరికీ కూడా ఉచితంగా


ఆర్టీసీ బస్సు ప్రయాణం రైతు భరోసా పేరు మీద రైతులకి 15000 కౌలురైతులకు 12000 రూపాయలు అలాగే 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు ఇండ్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్లు ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు విద్యా భరోసా కార్డు మీద చదువుకునే పిల్లలకు 5 లక్షల రూపాయలు అందజేస్తారని ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి సింగల్ విండో డైరెక్టర్ తండ నర్సింహా వార్డ్ మెంబర్లు సోలిపురం నర్సింహా రెడ్డి పెదగాని వెంకన్న గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు సామ నల్లారెడ్డి ఉపాధ్యక్షులు సంఘపాక నర్సింహా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన రవికుమార్ సోషల్ మీడియా ఇంచార్జి సంఘపాక సతీష్ వర్కింగ్ ప్రెసిడెంట్ లోడి లింగస్వామి మాజీ వార్డ్ మెంబర్లు లోడి మల్లేష్ మంటిపెల్లి మచ్చగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులుముదసాని వెంకన్న వస్తుపుల ఎల్లయ్య చంద్రయ్య చీమల ఎంకన్న వస్తుపుల ఎల్లేష్ శంకర్ సంఘపాక రాజు యూత్ కాంగ్రెస్ మండల నాయకులు రాజు గుండెబోయిన నవీన్ గోపినాధ్ నవీన్ తిమ్మేటి మల్లేష్ ఎస్.కె జావిద్ మోత్కూర్ నవీన్ మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు

## బాలల దినోత్సవం సందర్భంగా సాయి భోజన్ గర్భిణులకు, బాలింతలకు, రోగులకు అన్నదానం



రాయల్ పోస్ట్ ప్రతినిధి...భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా మంచిర్యాల్ జిల్లా బెల్లంపల్లి పట్టణంలో బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం సాయి భోజన్ నిర్వహించారు. బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రస్ట్ ఆధ్వర్యంలో గుప్త దాత,ట్రస్ట్ వ్యవస్థాపకుల సహకారంతో గర్భిణులకు, బాలింతలకు, రోగులకు, అన్నార్తులకు అన్నదానం చేసినట్లు సనాతనధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.నెహ్రూ స్మరణలోజవహర్ లాల్ నెహ్రూ స్మరణలో అన్నదానం చేయడం ఆనందంగా ఉందని బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి ఆనందం వ్యక్తం చేశారు. ట్రస్ట్ ద్వారా “ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం” అని పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బోద్దున సతీష్, సేవకులు డి మధుకర్ ఆకుల సాయికుమార్, ఆకుల రవీందర్, యం డి యూసఫ్ , డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది, దాతలు తదితరులు పాల్గొన్నారు.

## కాసిపేట గురుకులంలో ఘనంగా బాలల దినోత్సవం



.తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల కాసిపేటలో మంగళవారం చాచా నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఘనంగా బాలల దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ఊటూరి సంతోష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బెల్లంపల్లి పురపాలక సంఘం కమిషనర్ కే సమ్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు పాల్గొన్న కార్యక్రమాలలో బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి స్రవంతి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## భవన నిర్మాణ సంఘం బలోపేతానికి కృషి చేయాలి



..మంచిర్యాల జిల్లా ఎస్సీ కమ్యూనిటీ హాల్ లో భవన నిర్మాణ సంఘం మేస్త్రీలు, కూలిల సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు దాసరి భానయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం బలోపేతం చేయడానికి మరింత కృషి చేయడానికి మనందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి అమావాస్య రోజున సంఘం సమావేశం ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు దాసరి బాలయ్య,మేస్త్రీలు, కూలీలుపాల్గొన్నారు.

## నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



.బెల్లంపల్లి పట్టణంలోని 18వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టడం జరిగింది. ప్రచారంలో భాగంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పోచంపల్లి హరీష్ గడపగడపకు వెళ్లి బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, స్థానిక ఎమ్మెల్యే అవినీతి,అక్రమాలను, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి, స్టిక్కర్లను గోడలకు అంటించారు. బెల్లంపల్లి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,మాజీమంత్రి గడ్డం వినోద్ వెంకటస్వామి హస్తం గుర్తుకే ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 మంది యువకులు



.. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలుక ఆకాష్ ఆధ్వర్యంలో 50 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డం వినోద్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి వినోద్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వినోద్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ఉద్యోగ నోటిఫికేషన్ లు జారీ చేయకుండా పేపర్ లీకేజీలతో యువత జీవితాలతో ఆడుకుంది అన్నారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీ చేపడుతాం అన్నారు.

## బీజేపీ అధికారంలోకి వస్తేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది



... మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కన్నాల బస్తీ 1వ వార్డులో నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అమురాజుల శ్రీదేవి పర్యటించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వ పాలనపై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు.నియోజకవర్గం అభివృద్ధి ఎజెండాగా ముందుకు సాగుతున్నామన్నారు. అవినీతి ప్రభుత్వంతో ప్రజలు ఇన్ని రోజులు ఎన్నో బాధలు చూశారన్నారు. నియోజకవర్గంలో 9 సంవత్సరాల పాలనలో ఎంతో మంది ఇబ్బంది పడ్డారని, వారికి అండగా నిలబడుతానన్నారు. నియోజకవర్గంలో ఎక్కడికి సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీ కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## ఎమ్మెల్యే గారి గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ శ్రేణుల ఎన్నికల ప్రచారం

- హుస్నాబాద్ గడ్డ బిఆర్ ఎస్ అడ్డ

-చిగురుమామిడి ఎన్నికల ప్రచారంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి



(హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు )చిగురుమామిడి,మండలంలో భారత రాష్ట్ర సమితి ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతుంది బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీ-షన్న గెలుపే లక్ష్యంగా మండల పార్టీ కార్యవర్గం ఎక్కడిక్కడ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తుంది. ఈరోజు చిగురుమామిడి మండలం లో రైతు, కూలీల దగ్గరికి వెళ్లి రైతులకు మహిళలకు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు మరియు పార్టీ మేనిఫెస్టో ని వివరించారు. ఈనెల 30 వ తేదీన జరుగబోయే శాసనసభ ఎన్నికల్లో కారు గుర్తుపైన ఓటు వేసి ఎమ్మెల్యే గారిని గెలిపించుకోవాలన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందింది అంటే అది కేవలం ఎమ్మెల్యే గారి కృషి పట్టుదల అని ఒప్పుకోక తప్పదని అన్నారు. ఈరోజు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారంటే ఎమ్మెల్యే గారికి ఈ ప్రాంత ప్రజల మీద ఉన్న ప్రేమ ఎట్టిదో చెప్పనవసరం లేదు. మళ్ళొక్కసారి మన ఎమ్మెల్యే ని గెలిపించుకుని అభివృద్ధి ని కొనసాగించాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్,జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు ఆకవరం మఠం శివప్రసాద్, ఉపసర్పంచ్ పద్మ,మాజీ వైస్ ఎంపిపి ఆకవరం మఠం భవాని,పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి చెప్యాల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు,మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా,గ్రామం.గ్రామశాఖ మాజీ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ యువజన విభాగం ఉపాధ్యక్షులు ముంజ ప్రకాష్ గౌడ్,మహిళా నాయకులు గొల్లపల్లి అరుణ, తిరుమల నాయకులు తాళ్లపల్లి తిరుపతి, ధర్మేందర్,మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ లో బిజెపికి బిగ్ షాక్

### పొన్నం సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన కర్ణకంటి మంజుల రెడ్డి








(హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు ) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాలుగా హుస్నాబాద్ లో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిన సామాజిక సేవకురాలు నియోజకవర్గ స్థాయి లో ప్రజలు లో మంచి స్థానం వున్న నాయకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి ఇటీవల కాలంలో బిజెపిలో చేరింది నవంబర్ 7న బిజెపి ప్రకటించిన నాలుగవ జాబితాలో తన పేరు రాకపోవడంతో నిరాశకు గురైన మంజుల రెడ్డి మంగళవారం రోజు హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పొన్నం ప్రభాకర్ సమీక్షంలో పార్టీలో చేరారు పొన్నం గెలుపు తనవంతు కృషి చేస్తా అన్నారు...

# సంపాదకీయం

తెలంగాణలో బిజెపి సైంధవపాత్ర ! --------------------మంగళవారం 14-11-2023

కర్నాటకలో బిజెపి వ్యూహం బెడిసింది. అక్కడ ప్రజల ముందు బిజెపి పప్పులు ఉడకలేదు. కాంగ్రెస్ ఏదో వెలగబెడుతుందన్న నమ్మకం లేకపోయినా...ముందు బిజెపిని తరిమేయాలన్న కసితో ప్రజలు ఓటేసారు. ఎందుకంటే విపక్ష నేతలపై దాడులు, కేసులు ఇలా ఎన్నో రకాల వేధింపులు చేశారు. డికె శివకుమార్‌పై కేసులే ఇందుకు నిదర్శనం. రాజకీయ అవినీతిని చెండాడాల్సి వస్తే గట్టి చర్యలు తీసుకోవాలి. నిగ్గదీసి వారిని బోనులో నిలబెట్టాలి. కేవలం వేధింపులు కాకుండా పక్కా చర్యలకు పూనుకుని ఉంటే ప్రజలు హర్షిస్తారు. ఈ దేశంలో రాజకీయ అవినీతి, కార్పోరేట్ అక్రమాలు కలసిపోయి రాజ్యమేలుతున్నాయి. బిజెపి చేస్తున్న లేదా చేయిస్తున్న దాడులు కూడా అలాగే బెదరింపు వ్యవహారాలుగా మారాయి. తాజాగా తెలంగా ణలో కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ఐటి దాడులు కూడా ఇదే కోవలోకి వస్తాయి. ఎవరి ప్రోత్సాహం, ప్రోద్బలంతో ఈ దాడులు చేశారన్నది స్వయంగా పొంగులేటే వెల్లడించారు. విషయమేమంటే బిజెపి చేస్తున్న రాజకీయాలు రానురాను ఏవగింపు కలిగించేవిగా ఉన్నాయి. బిజెపిని అధికారంలోకి తీసుకుని వస్తామన్న బిజెపి మాటలు కాస్తా పక్కదారి పట్టాయి. వ్యవహారం చూస్తుంటే బిజెపి వేస్తున్న ప్రతి అడుగూ.. బిఆర్ఎస్ అధికారం జారిపోకుండా, కాంగ్రెస్ గెలవకుండా చేస్తున్న ప్రయత్నాలుగానే ఉన్నాయి. ప్రజలు, రాజకీయ నాయకులు, విశ్లేషకులు చేస్తున్నట్లుగానే ఉన్నాయి. ఇకపోతే ఎన్నికలకు ముందు బండి సంజయ్‌ను మార్చడంపై అందరూ ముక్కున వేలేసుకున్నారు. స్పీడ్‌గా నడుస్తున్న బండిని వదలడంపై వచ్చిన విమర్శలకు నేటికీ బిజెపి నాయకత్వం వద్ద సమాధానం లేదు. పార్టీని గాడిలో పెట్టి పరుగులు తీయిస్తున్న బండి సంజయ్‌ను తొలగించడం అన్నది ఎవరి వ్యూహాలక చిక్కడం లేదు. కానీ మొత్తంగా ఇప్పుడు అర్థమయ్యిందల్లా పరోక్షంగా బిఆర్ఎస్‌ను అధికారంలో కొనసాగించడం లేదా..బిజెపి మద్దతుతో ప్రభుత్వం ఏర్పడేలా ప్లాన్ చేస్తున్నట్లుగా ఉంది. ఇకపోతే అసలు విషయాన్ని వదిలేసి ఇప్పుడు బిసి సిఎం అంటూ చేస్తున్న ప్రకటనపై ప్రజలు చర్చించకుంటున్నారు. ఇంత దౌర్భాగ్యమా అని అనుకుంటున్నారు. బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించినా.. ఎస్సీ వర్గీకరణపై సాక్షాత్తూ ప్రధాని మోదీ నర్మగర్భంగా హామీ ఇచ్చినా ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం చేస్తున్నా కూడా ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. అయితే ఈ అంశాల ఆధారంగా కొంతమేర కాంగ్రెస్‌కు నష్టం కలుగుతుందని మాత్రం ప్రతి ఒక్కరూ అంచనా వేస్తున్నారు. ఇలా జరగాలని కూడా బిజెపి కోరుకుంటుందా అన్నదే అనుమనం కలుగుతోంది. అయితే పక్కాగా అధికారంలోకి రావాలన్న విషయంలో బీజేపీ నాయకత్వం విఫలమైందనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్‌కు తామే ప్రత్యామ్నాయమని, కేసీఆర్ సర్కారును గద్దె దించుతామని చెబుతున్న బీజేపీ నాయకతులు కార్యాచరణలో ఆ తెగువను చూపడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. బీజేపీని గెలిపిస్తే బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించే విషయాన్ని జనంలోకి తీసుకెళ్లడంలో బీజేపీ విఫలమైందనే విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. 112 ఉపకులాలకు చెందిన బీసీ ఓటర్లున్నారు. రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో బీసీలే ఎక్కువ ఈ సామాజివర్గాన్ని ఆకట్టుకుంటే సీఎం సీటు వస్తుందనేది అందరికీ తెలుసు. బీజేపీ కేంద్ర నాయకత్వం కూడా ఇదే ఉద్దేశంతో బీసీ సీఎం నినాదాన్ని తెరమీదకు తెచ్చినా ఇక్కడ సీరియస్‌గా ఈ విషయంలో బిజెపికి చిత్తశుద్ధి లేదన్నది మాత్రం సుస్పష్టం. ఈ విషయాన్ని గాలికొదిలేశారనే విమర్శలున్నాయి. మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ తెలిసేలా రాష్ట్ర నాయకత్వం ప్రచారం చేయడం లేదనే విమర్శలొస్తున్నాయి. దీనిపై ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపోతే ఎప్పుడూ పెద్దగా ఆసక్తి చూపని బిజెపి



ఎన్నికల ముందు డ్రామాకు తెరతీసింది. ఎస్సీ వర్గీకరణ కోసం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ నిర్వహించగా.. ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కావడమే గాకుండా...ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేస్తామని హామీ ఇచ్చారు. అయితే ఇదంతా కూడా ఎస్సీల్లో ఓ వర్గాన్ని కాంగ్రెస్‌కు దూరం చేసే ఎత్తుగడ గానే ఉంది. ఇంకా లోతుగా పరిశీలిస్తే బిజెపి ఎత్తుగడలన్నీ బిఆర్ఎస్ సూచనల మేరకే జరుగుతున్నాయని అర్థం అవుతోంది. కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి రాకుండా సైంధవపాత్ర పోషిస్తుందని అర్థం అవుతోంది. ఎస్సీల్లో మాదిగ ఉపకులాలకు చెందిన వారే ఎక్కువంగా ఉన్నారు. వర్గీకరణ కోసం దాదాపు మూడు దశాబ్దాలుగా పోరాటం సాగుతోంది. ఎస్సీ వర్గీకరణకు తాము కట్టుబడి ఉన్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మాదిగలకు జరుగుతున్న అన్యాయానికి ముగింపు పలకడానికి త్వరలోనే ఎస్సీ వర్గీకరణపై కమిటీని ఏర్పాటు చేసి, న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. 30 ఏండ్లుగా సాగుతున్న మాదిగల పోరాటంలో తాను తోడుగా ఉంటానని, మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఒక సహాయకుడిగా పనిచేస్తానని ఆయన చెప్పారు. ఇదంతా కూడా ఎన్నికలకు ముందు జరిగిన తతంగమని మరచిపోరాదు. ఒకదాని వెనక ఒకటిగా బిజెపి అనుసరిస్తున్న వ్యూహాలన్నీ, చేస్తున్న ప్రకటనలన్నీ కేవలం బిఆర్ఎస్ అధికారన్ని పదిలం చేసేవిగా ఉన్నాయి. దశాబ్దాల ఉద్యమం,యువకుల ప్రాణ త్యాగాలతో తెలంగాణ ఏర్పడితే..పదేండ్లు పాలన సాగించిన బీఆర్ఎస్ మాత్రం అన్నివర్గాల ప్రజలను మోసంచేసిందన్న ఆరోపణలున్నాయి. కెసిఆర్ నిరంకుశ విధానాలపై ప్రజలు ఆందోళనలో ఉన్నారు. కెసిఆర్‌కు ఎన్నికల్లో బుద్ది చెప్పాలన్న భావన కనినిస్తోంది. తెలంగాణ గౌరవాన్ని, అస్థిత్వాన్ని బీఆర్ఎస్ సర్కారు కాపాడలేకపోయింది. తెలంగాణలో ఓ నిరంకుశ ప్రభుత్వాన్ని పారద్రోలేందుకు ప్రజలు పోరాడుతున్న తరుణంలో బిజెపి సైంధవ పాత్ర పోషించడం ద్వారా చరిత్రలో ఓ మచ్చను మిగల్చబోతోంది.

# ప్రపంచ కప్‌లో నేడు తొలి సెమీస్

## నేడు న్యూజిలాండ్‌తో టీమిండియా పోరు - మళ్లీ నెదర్లాండ్స్ తగలడంతో సర్వత్రా ఉత్కంఠ

ముంబై,నవంబర్14 ప్రపంచకప్‌లో సెమీస్ పోరుకు రంగం సిద్ధమైంది. బుధవారం తొలి సెమీస్‌లో న్యూజిలాండ్‌తో భారత్, గురువారం రెండో సెమీస్‌లో దక్షిణాఫ్రికాతో ఆస్ట్రేలియా తలపడ నున్నాయి. ఇప్పుడు ఈ సెమీస్ మ్యాచ్‌లు జరిగే వేదికలపైనా చర్చ కొనసాగుతోంది. వాంఖడే, ఈడెన్ గార్డెన్స్ పిచ్‌లు ఎవరికి అనుకూలిస్తాయన్న దానిపై చర్చ సాగుతోంది.. ప్రస్తుతం ప్రపంచకప్‌లో భారత్ ప్రదర్శనతో అభిమానులు ఊగిపోతున్నారు. గత కప్‌ను 12 ఏళ్ల క్రితం స్వదేశంలోనూ టీమ్‌ఇండియా గెలిచింది. భారత్‌కు మళ్లీ అవకాశం వచ్చింది. ప్రస్తుతం ఉన్న ఫామ్‌లో వాళ్లకిదే మంచి ఛాన్స్. ఈసారి అవకాశం కోల్పోతే మళ్లీ విజేతగా నిలిచే స్థాయికి వెళ్లడానికి మరో మూడు ప్రపంచకప్‌ల సమయం పట్టేలాఉంది. ఎందుకంటే జట్టులో 7-8 మంది ఆటగాళ్లు కెరీర్ చరమాంకంలో ఉన్నారు. బహుశా ఇదే వారికి చివరి ప్రపంచకప్ కావొచ్చన్న అభిప్రాయం ఉంది. ఇప్పటి వరకు జరిగిన లీగ్ మ్యాచ్‌లన్నీ గెలిచి టీమిండియా మంచి ఊపులో ఉంది. న్యూజిలాండ్‌పై జాగ్రత్తగా ఆడాల్సిన సమయం ఇది. భారత్-నెదర్లాండ్స్ మధ్య జరిగిన మ్యాచ్‌తో లీగ్ దశ ముగిసింది. ఇక మిగిలింది నాకౌట్ పోరు మాత్రమే. బుధవారం నుంచి ఈ ఆసక్తికర సమరానికి తెరలేవనుంది.ఈ ప్రతిష్ఠాత్మక కప్ కోసం భారత్-న్యూజిలాండ్, ఆస్ట్రేలియా- దక్షిణాఫ్రికా జట్లు అమీతుమీ తేల్చుకోబోతున్నాయి. టోర్నీకి ముందు తుది కూర్పు, మిడిలార్డర్ వైఫల్యం తదితర సమస్యలతో కనిపించిన రోహిత్ సేన.. బరిలోకి దిగాక మాత్రం అంచనాలను మించి రాణిస్తోంది. గత నెల 8న ఆసీస్‌తో ప్రపంచకప్ ప్రస్థానం ఆరంభించిన భారత జట్టు అనంతరం వరుసగా అఫ్గాన్, పాక్, బంగ్లాదేశ్, కివీస్, ఇంగ్లండ్, శ్రీలంక, సౌతాఫ్రికా, నెదర్లాండ్స్‌లపై సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. ఈ ఘనవిజయాలతో అలవోకగా సెమీస్ బెర్త్‌ను దక్కించుకుంది. అటు కివీస్ మాత్రం వరుసగా నాలుగు విజయాలు, నాలుగు ఓటములతో నిష్క్రమణ ముంగిట నిలిచింది. అయితే ఆఖరి లీగ్ మ్యాచ్‌లో శ్రీలంకపై ఘనవిజయం వారికి బెర్త్ ఖాయమయ్యేలా చేసింది. మాజీ చాంపియన్ ఆస్ట్రేలియా సైతం ఆరంభంలో భారత్, దక్షిణాఫ్రికాలపై ఓడినా.. అద్భుత రీతిలో పుంజుకుని మరో ఓటమే లేకుండా సెమీస్‌లోకి దూసుకు వచ్చింది. సఫారీలు సైతం ఈసారి విశేషంగా రాణించారు. ఆ జట్టు కేవలం 2 మ్యాచ్‌ల్లో మాత్రమే ఓడింది. బుధవారం ముంబైలో



భారత్-కివీస్ మధ్య తొలి సెమీస్, గురువారం ఆసీస్‌దక్షిణాఫ్రికా మధ్య కోల్‌కతాలో రెండో సెమీస్ జరుగుతుంది. మూడో వరల్డ్‌కప్ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న భారత జట్టు ముందుగా వాంఖడేలో తొలి పరీక్ష ఎదుర్కోనుంది. ఎందుకంటే 2019 మెగా టోర్నీలోనూ టీమిండియాకు సెమీస్‌లోనే గండం ఎదురైంది. అదీ కివీస్ చేతిలోనే కావడం గమనార్హం. ఈసారి ఈ రెండు జట్ల మధ్యే సెమీస్ జరుగబోతోంది. కానీ 2011 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్లో శ్రీలంకపై నెగ్గి విజేతగా నిలిచిన వాంఖడేలోనే.. కివీస్‌పైనా భారత జట్టు ప్రతీకారం తీర్చుకోవాలని ఫ్యాన్స్ బలంగా కోరుకుంటున్నారు. ఇక ఓవరాల్‌గా టీమిండియాకిది ఎనిమిదో ప్రపంచకప్ సెమీ ఫైనల్స్. గతంలో ఏడుసార్లు సెమీస్‌కు చేరినా, మూడుసార్లే ఫైనల్‌దాకా వెళ్లింది. 1983లో తొలిసారి కపిల్ దేవ్ నాయకత్వంలో ఇంగ్లండ్ జట్టును ఓడించి ఫైనల్‌కు వెళ్లింది. అక్కడ విండీస్‌ను చిత్తుచేసి విశ్వవిజేతగా నిలిచిన విషయం తెలిసిందే. 1987లో ఇంగ్లండ్, 1996 శ్రీలంక చేతిలో సెమీస్‌లోనే ఓడారు. అలాగే 2003 వరల్డ్‌కప్ సెమీస్‌లో కెన్యాపై నెగ్గి ఫైనల్‌కు వెళ్లినా ఆసీస్ చేతిలో భారత్ ఓడింది. 2011లో పాక్‌ను సెమీస్‌లో చిత్తు చేసిన ధోనీ సేన ఫైనల్లోనూ శ్రీలంకను ఓడించి రెండోసారి విజేతగా నిలిచింది. ఇక 2015లో ఆసీస్ చేతిలో 95 రన్స్ తేడాతో.. 2019లో కివీస్ చేతిలో 18 రన్స్ తేడాతో ఓటమిపాలై సెమీఫైనల్స్‌లోనే వెనుదిరిగింది. ఇకపోతే ఈ రెండు పిచ్‌లు ఎవరికి పరుగుల వరద పారిస్తుందన్నది చూడాలి. భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి సెమీస్‌కు వేదికగా నిలిచే ముంబయిలోని వాంఖడే స్టేడియంలో పరుగుల వరద పారడం ఖాయమనే చెప్పాలి. ఎందుకంటే ఇప్పటివరకూ ఈ ప్రపంచకప్‌లో ఇక్కడ జరిగిన మ్యాచ్‌ల్లో భారీ స్కోర్లు నమోదయ్యాయి. ఇక్కడ రెండు మ్యాచ్‌లాడిన దక్షిణాఫ్రికా.. ఇంగ్లాండ్‌పై 399/7, బంగ్లాదేశ్‌పై 382/5 పరుగులు సాధించింది. శ్రీలంకపై టీమ్‌ఇండియా 357/8 స్కోరు సాధించింది. ఆస్ట్రేలియాపై అఫ్గానిస్థాన్ 291/5 స్కోరు చేయగా.. ఛేదనలో మ్యాక్స్‌వెల్ అద్భుత ద్విశతకంతో కంగారూ జట్టు లక్ష్యాన్ని చేరుకుంది. బ్యాటింగ్‌కు అనుకూలిం చే ఈ పిచ్‌పై మొదట బ్యాటింగ్ చేసే జట్టుకే ఎక్కువ విజయావకాశాలుంటాయి. మొదట బ్యాటింగ్‌లో భారీ స్కోరు చేయొచ్చు. ఈ ఎర్రమట్టి పిచ్ ఆట సాగుతున్నా కొద్దీ పేసర్లు, స్పిన్నర్లకూ అనుకూలించే అవకాశం ఉంది. దీంతో ఛేదనలో పరిస్థితులు బౌలింగ్‌కు అనువుగా మారే ఆస్కారముంది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య రెండో సెమీస్ జరిగే కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ పిచ్ బౌలింగ్, బ్యాటింగ్‌కు సమానంగా సహకరించే అవకాశాలున్నాయి. ఈ టోర్నీలో ఇక్కడ మొదట బంగ్లాదేశ్‌పై 229 పరుగులు చేసిన నెదర్లాండ్స్.. అనంతరం ప్రత్యర్థిని 142కే ఆలౌట్ చేసింది. మరో మ్యాచ్‌లో మొదట బంగ్లా 204 చేయగా.. పాకిస్థాన్ 32.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. ఇక దక్షిణాఫ్రికాపై భారత్ 326/5 భారీ స్కోరు చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత బౌలింగ్‌లో చెలరేగి సఫారీ జట్టును 83కే కుప్పకూల్చింది. పాకిస్థాన్‌పై ఆసీస్ 337/9 స్కోరు చేసి 93 పరుగుల తేడాతో గెలిచింది. ఈ స్కోర్లు చూస్తే ఇక్కడి పిచ్ మొదట బ్యాటింగ్‌కు, రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌కు సహకరించే లా కనిపిస్తోంది. అయితే బలమైన బౌలింగ్ ఉంటే మొదట కూడా ప్రత్యర్థిని తక్కువ స్కోరుకే పరిమితం చేసే అవకాశం ఉంది.


# మెదక్ జిల్లాను రాజన్న సిరిసిల్ల జోన్ నుండి చార్మినార్ జోన్ లో కలపాలి

## కంచరి బ్రహ్మం. సింగూరు జలాల సాధన కమిటీ అధ్యక్షులు

రాయల్ పోస్ట్ (ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో) మెదక్ జిల్లాకు చార్మినార్ జోన్లో కలపాలని కోరుతూ సింగూరు జలాల సాధన కమిటీ అధ్యక్షులు కంచరి బ్రహ్మం సోమవారం నాడు మెదక్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు జె ఏఏసీ నాయకులు బ్రహ్మం మాట్లాడుతూ మెదక్ జిల్లాను రాజన్న సిరిసిల్ల జోన్లో ఉండడంవల్ల నిరుద్యోగులకు మరియు ప్రభుత్వ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం, నష్టం వాటిల్లుతుందని అన్నారు. పూర్తిగా మెదక్ జిల్లా హైదరాబాద్ సిటీ సరౌండింగ్ ఏరియా బార్డర్లో ఉన్న మెదక్ జిల్లాను దగ్గర్లో ఉన్న చార్మినార్ జోన్ లో విలీనం చేయకుండా చాలా దూరంగా ఉన్న రాజన్న సిరిసిల్ల జోన్ లో విలీనం చేయడం వల్ల నిరుద్యోగులకు, ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగాల కల్పనలో, ప్రమోషన్లలో, బదిలీలలో ఇబ్బందులు కలవడమే కాకుండా తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు చాలామంది నిరుద్యోగులు, ఉద్యోగస్తులు జోన్ మార్పు కోరుకుంటున్నారని, ప్రభుత్వ ఉద్యోగాల ఎంపికలో ప్రస్తుత జోన్ లో కాంపిటీషన్ ఎక్కువగా ఉందని కాబట్టి విద్యార్థులు నష్టపోతున్నారాన్నారు చార్మినార్ జోన్ లో అయితే కాంపిటేషన్ తక్కువ ఉండడం వల్ల సులువుగా తక్కువ మార్కులతో ప్రభుత్వ ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ముఖ్యంగా మహిళా ఉద్యోగులకు సుదూర ప్రాంతం కు బదిలీ కావడం చేత ఇబ్బందులు పడుతున్నారని, ప్రమోషన్ల విషయంలో కూడా కొంత నష్టం జరుగుతుంది.

ఈ విషయంలో గౌరవ అబద్దర్మ ముఖ్యమంత్రి కెసిఆర్ గారు రేపు జరగబోయే ప్రజా ఆశీర్వాద సభ లో మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలిపే విధంగా హామీ ఇచ్చి న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని కెసిఆర్ కు సవినయంగా విజ్ఞప్తి చేశారు.



# శ్రీశైలంలో కార్తీక మాసోత్సవాలు ప్రారంభం

## సామూహిక అభిషేకాలు రద్దు

శ్రీశైలం,నవంబర్14:శ్రీశైలంలో కార్తీక మాసోత్సవాలు ప్రారంభం అయ్యాయి. భక్తులు తొలిరోజే స్వామి అమ్మవారిని దర్ఇంచుకునేందుకు వచ్చారు. మంగళవారం నుంచి కార్తీక మాసోత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ ఉత్సవాలు డిసెంబర్ 12 వరకు కొనసాగుతాయి. రద్దీ రోజుల్లో గర్భాలయ, సామూహిక అభిషేకాలను రద్దు చేసినట్లు దేవస్థానం వెల్లడించింది. భక్తులు ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకున్నామని అధికారులు తెలిపారు. శని, ఆది, సోమవారాలతోపాటు సెలవు రోజుల్లో స్పర్శ దర్శనాలు రద్దు చేశారు. కార్తీక మాసంలో మంగళవారం నుంచి శుక్రవారం వరకు నాలుగు విడతలుగా స్పర్శ దర్శనాలను ఏర్పాటు చేశారు. టికెట్లు ఆన్ లైన్ లో అందుబాటులో ఉంటాయని దేవస్థానం అధికారులు వెల్లడించారు. కార్తీక మాసంలోని శని,



ఆది, సోమవారాల్లో భక్తులందరికి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తారు. రద్దీ ఎక్కువగా ఉంటే అమ్మవారి అంతరాలయంలో భక్తులు నిర్వహించుకునే కుంకుమార్చనను రద్దు చేసినట్లు వెల్లడించారు. శని, ఆది, సోమ, కార్తీక పౌర్ణమి, ఏకాదశి రోజుల్లో సామూహిక, గర్భాలయ అభిషేకాలు, స్పర్శ దర్శనాలు రద్దు చేశారు. సాధారణ రోజుల్లో కూడా సామూహిక, గర్భాలయ అభిషేకాలు పరిమిత సంఖ్యలో మాత్రమే అందుబాటులో ఉంటాయి.

పాతాళ గంగ వద్ద శౌచాలయాలు, స్త్రీలు దుస్తులు మార్చుకునే గదులకు, పాతాళగంగ మెట్ల మార్గం తదితర చోట్ల అవసరమైన మరమ్మతు పనులు పూర్తి చేశారు. కార్తీక సోమవారాల్లో లక్ష దీపోత్సవం, పుష్కరిణి హారతి, కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం, పుణ్య నదీ హారతి ఏర్పాట్లు, కార్తీక మాసంలో ఆకాశ దీపం ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఉదయం 10.30 గంటల నుంచే అన్నదానం ప్రారంభిస్తారు. సాయంత్రం 6.30 గంటల నుంచి భక్తులకు అల్పాహారం పంపిణీ చేస్తారు. క్యూ లైన్లలో ఉన్నవారికి బిస్కెట్లు, మంచినీరు, అల్పాహారం పంపిణీ చేస్తారు. భక్తులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకున్నామని ఈవో తెలిపారు.

# బైకును ఢీకొన్న బస్సు ఇద్దరి మృతి ఒకరికి గాయాలు

ఆల్లాదుర్గం రాయల్ పోస్ట్ (ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో )మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని రాంపూర్ గ్రామము వద్ద బైకును బస్సు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలైనాయి కుటుంబీకులు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి అల్లాదుర్గం మండలంలోని సీతానగర్ గ్రామానికి చెందిన లింగాయోల విజెయ్ (15 ) చిన్నోల్ల సాయిలు (14) అజెయ్ (18) ముగ్గురు రాంపూర్ వైపు నుండి సీతానగర్ వారి సొంత గ్రామానికి వెళ్లే క్రమంలో జాతీయ రహదారి బ్రిడ్జి కింది నుండి సర్వీస్ రోడ్డు వైపు దాటుతుండగా సర్వీస్ రోడ్డులో ఆర్టీసీ బస్సు వేగంగా వెళుతు బైక్ పై వెళుతున్న వారిని ఢీకొనడంతో సీతానగర్ గ్రామానికి చెందిన విజయ్ (15) సాయిలు (14)అక్కడికక్కడే మృతి చెందారు మరో వ్యక్తి అజయ్ కి తీవ్ర



గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు అల్లాదుర్గం ఎస్ఐ ప్రవీన్ రెడ్డి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు మృతిచెందడంతో సీతనగర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి




# ఒబెరాయ్ గ్రూప్ ఛైర్మన్ కన్నుమూత

ఒబెరాయ్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్, రిసార్ట్స్ ఛైర్మన్ పృథ్వీ రాజ్ సింగ్ ఒబెరాయ్(94) మంగళవారం ఉదయం అనారోగ్యం కారణంతో కన్నుమూశారు. 2002లో అతను తన తండ్రి మోహన్ సింగ్ ఒబెరాయ్ మరణం తర్వాత ఐఈహెచ్ లిమిటెడ్ ఛైర్మన్, డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2013 వరకు సంస్థ సీఈఓగా కొనసాగారు. మే 2022 వరకు పృథ్వీ రాజ్ సింగ్ ఈఐహెచ్ లిమిటెడ్ ఛైర్మన్, డైరెక్టర్ బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం తన పదవిని వీడాలని నిర్ణయించుకున్నారు. ఆయన మేనల్లుడు అర్జున్ సింగ్ ఒబెరాయ్‌ను ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమించారు. ఒబెరాయ్ ఆరోగ్యం కోసం ఎక్కువ సమయం కేటాయించేవారని ఆయన కుమారుడు ఒబెరాయ్ హెూటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ విక్రమ్ ఒబెరాయ్ తెలిపారు.పృథ్వీ రాజ్ సింగ్ ఇండియా, యూకే,



స్విట్జర్లాండ్‌లో చదువు పూర్తిచేశారు. 1967లో ఢిల్లీలో ది ఒబెరాయ్ సెంటర్ ఆఫ్ లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్‌ని స్థాపించారు.

# బిలియనీర్ జాబితాలో కొత్త ఎంట్రీ..

## రూ.8వేల కోట్ల సంపద

మంచి బిజినెస్ ఐడియా ఉంటే కోటీశ్వరులు కావడం సులువేనని చాలా మంది నిరూపిస్తున్నారు. స్టార్టప్ కంపెనీ స్థాపించి లాభాలు పొందుతున్నారు. తర్వాత కొన్ని రోజులకు ఐపీఓ ద్వారా స్టాక్‌మార్కెట్‌లో లిస్ట్ అయి కోట్లు గడిస్తున్నారు.

దాంతో ఏళ్లుగా మార్కెట్‌లో ఉంటున్న సంపన్నుల సరసన కొత్త బిలియనీర్లు చేరుతున్నారు. ఈ క్రమంలో తాజాగా భారత బిలియనీర్ల జాబితాలో కొత్తగా ప్రదీప్ రాథోడ్ స్థానం సంపాదించారు. అసలు ఈయన ఎవరు? ఏ వ్యాపారం చేస్తుంటారు.. వంటి అంశాల గురించి తెలుసుకుందాం.
వంట గదుల్లో ఉపయోగించే వస్తువులు, థర్మోవేర్ ఉత్పత్తులను తయారుచేసే కంపెనీ సెల్లో వరల్డ్ ఛైర్మన్‌గా ప్రదీప్ రాథోడ్ వ్యవహరిస్తున్నారు. ఇటీవల ఆయన కంపెనీ ఐపీవో ద్వారా స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయింది. మార్కెట్‌లోని డిమాండ్ వల్ల పెట్టుబడిదారులు, రిటైల్ ఇన్వెస్టర్లు కంపెనీ స్టాక్‌ను కొనుగోలు చేయడంతో స్టాక్ ధర అమాంతం




పెరిగింది. దాంతో తన సంపద కూడా పెరిగి బిలియనీర్‌గా మారిపోయారు. ఆయనకు కంపెనీలో 44 శాతం వాటా ఉంది. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ప్రదీప్ రాథోడ్ వద్ద రూ.8,300 కోట్ల సంపద ఉన్నట్లు ఫోర్బ్స్ ప్రకటించింది. ఆయన బడామియా చారిటబుల్ ట్రస్ట్‌కు ట్రస్టీగా కొనసాగుతున్నారు. జేఐటీఓ అడ్మినిస్ట్రేటివ్ ట్రైనింగ్ ఫౌండేషన్ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు.

సెల్లోవరల్డ్ కంపెనీ కిచెన్ వేర్, థర్మోవేర్, పెన్నులు, స్టేషనరీ ఉత్పత్తులను తయారు చేస్తోంది. 2017లో గాజు ఉత్పత్తుల తయారీలోకి కంపెనీ ప్రవేశించింది. 1974లో ఈ కంపెనీని స్థాపించారు. కంపెనీ తయరుచేస్తున్న ఉత్పత్తులు, కంపెనీ రాబడులు, వ్యాపార విస్తరణ వంటి అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకుని ఇటీవల మార్కెట్‌లో లిస్ట్ చేశారు. ప్రస్తుతం కంపెనీ డామన్, హరిద్వార్, చెన్నై, కలకత్తాల్లో కలిపి 13 తయారీ కేంద్రాలు కలిగి ఉంది. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నికర లాభం 30 శాతం పెరిగి రూ.285 కోట్లుగా నమోదైంది. ప్రస్తుతం ప్రదీప్ రాథోడ్ కుమారుడు గౌరవ్, తమ్ముడు పంకజ్ కంపెనీలో మేనేజింగ్ డైరెక్టర్లుగా ఉన్నారు. రాథోడ్ కుటుంబం విమ్‌ప్లాస్ట్ లిమిటెడ్ కంపెనీకి ప్రమోటర్లుగా వ్యవహరిస్తున్నారు. ఇది సెల్లో బ్రాండ్‌కు అనుబంధంగా ఉంటూ అనేక ప్లాస్టిక్ ఫర్నిచర్ ఉత్పత్తులను తయారు చేస్తోంది. ఇది గతంలోనే బీఎస్ఈలో లిస్ట్ అయింది. ఈ కంపెనీ రూ.700 కోట్ల మార్కెట్ క్యాపిటల్‌ను కలిగి ఉంది.

# మంత్రికి క్షమాపణలు చెప్పిన మస్క్.. కారణం ఇదేనా..





ప్రపంచ కుబేరుల్లో ఒకరైన ఎలాన్‌మస్క్‌కు చెందిన దిగ్గజ సంస్థ టెస్లా ప్లాంట్‌ను కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ మంగళవారం సందర్శించారు. కాలిఫోర్నియాలోని ఫ్రెమోంట్‌లోని ఈ కేంద్రంలో విద్యుత్ కార్ల తయారీని మంత్రి పరిశీలించారు.ఇందుకు సంబంధించిన ఫొటోలను మంత్రి తన ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. అయితే మంత్రి వెంట టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కనిపించలేదు. దీనిపై ఎక్స్ వేదికగా మంత్రికి మస్క్ క్షమాపణలు చెప్పారు.మంత్రి తన సందర్శనను ఉద్దేశించి ఎక్స్ ఖాతాలో ఇలా పోస్ట్ చేశారు. 'కాలిఫోర్నియాలోని ఫ్రెమోంట్‌లో ఉన్న టెస్లా తయారీ కేంద్రాన్ని సందర్శించాను. ఇక్కడ సీనియర్ హెూదాలో పనిచేస్తోన్న భారత ఇంజినీర్లు, ఆర్థిక నిపుణులను కలవడం ఆనందంగా ఉంది. టెస్లా ప్రయాణంలో వారు అందిస్తోన్న సహకారం గర్వకారణం. టెస్లా తయారీలో ఇండియా నుంచి దిగుమతులు పెంచడం సంతోషంగా ఉంది. ఈ పర్యటనలో మస్క్‌ను మిస్ అవుతున్నాను. ఆయన త్వరగా కోలుకోవాలి' అని మంత్రి అన్నారు.

మంత్రి ట్వీట్‌పై మస్క్ స్పందించారు. 'మీరు టెస్లాను సందర్శించడం మాకు గొప్ప గౌరవం. ఈ రోజు కాలిఫోర్నియాకు రాలేకపోయినందుకు క్షమాపణలు కోరుతున్నాను. త్వరలో మీతో జరగబోయే భేటీకి ఎదురుచూస్తున్నాను' అని టెక్ దిగ్గజం పోస్ట్ చేశారు.టెస్లా విద్యుత్ కార్లు త్వరలోనే భారత్‌లో ప్రవేశించే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలు వస్తున్నాయి. ఈ సందర్భంలో జరిగిన పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. జూన్‌లో అమెరికా పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఎలాన్ మస్క్ సమావేశమయ్యారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు తాము ఆసక్తిగా ఉన్నామని వెల్లడించారు. ఈవీ వాహనాల తయారీకోసం దేశంలోని కొన్ని నిబంధనలు సడలించనున్నట్లు సమాచారం. తాజా పర్యటనలో గోయల్-మస్క్ భేటీ జరుగుతుందని, భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు, దేశీయంగా పరికరాల కొనుగోలు, ఛార్జింగ్ మౌలిక వసతుల ఏర్పాటు, సుంకాల గురించి ప్రధానంగా చర్చిస్తారని వార్తలు వచ్చాయి. అయితే మస్క్ అనారోగ్యంతో ఈ భేటీ సాధ్యం కాలేదు.




# టీమిండియాతో సెమీస్ మ్యాచ్..

## కీలక వ్యాఖ్యలు చేసిన కివీస్ సారథి

: వరల్డ్ కప్ 2023 చివరి దశకు చేరుకుంది. ఇప్పటికే లీగ్ మ్యాచ్ లు ముగిసినప్పటికీ.. రేపు, ఎల్లుండి సెమీస్ మ్యాచ్ లు జరుగనున్నాయి.

ఈ క్రమంలో రేపు (బుధవారం) తొలి సెమీస్ పోరు జరుగనుంది. ఈ పోరులో అమీతుమీ తేల్చుకునేందుకు భారత్-న్యూజిలాండ్ జట్లు రెడీ అవుతున్నాయి. ఈ క్రమంలో రేపటి సెమీస్ మ్యాచ్ గురించి న్యూజిలాండ్ సారథి కేన్ విలియమ్సన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. భారత్ తో మ్యాచ్ ఒక పెద్ద సవాలుగా భావిస్తున్నామని అన్నాడు. టీమిండియా పెద్ద జట్లలో ఒకటని కానీ.. అందరికంటే అత్యుత్తమ జట్టు అనలేమని తెలిపాడు. టీమిండియా టాస్ గెలిస్తే ఏం చేయాలి..? మాజీ క్రికెటర్ సలహా

ఇదిలా ఉంటే.. రేపు జరిగే మ్యాచ్ కోసం వాంఖడే స్టేడియం టీమిండియా అభిమానులతో నిండిపోతుందని కేన్ విలియమ్సన్ పేర్కొన్నాడు. ఇంతకుముందు.. ఇలా భారీగా ప్రేక్షకులు ఉన్న మ్యాచ్ లు ఆడిన అనుభవం తమకు ఉందని తెలిపాడు. ఇలాంటి స్టేడియాల్లో ఆడే అవకాశం రావడం ఒక ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తుందని చెప్పాడు. ప్రేక్షకులు తమకు సపోర్ట్ చేయకపోయినా.. అద్భుతంగా రాణించిన సందర్భాలు ఉన్నట్లు తెలిపాడు. ఏదేమైనప్పటికీ.. టీమిండియాతో వరల్డ్ కప్ సెమీఫైనల్ మ్యాచ్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని కేన్ విలియమ్సన్ పేర్కొన్నాడు.

# పాయింట్ల పట్టికలో అగ్రస్థానం.. కట్‌చేస్తే..

2023: వన్డే ప్రపంచ కప్ 2024 రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో నిర్వహించారు. ఇందులో టాప్-4 జట్లు సెమీ-ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి.మొదటి సెమీ-ఫైనల్ మ్యాచ్ మొదటి ర్యాంక్ జట్టు, నాల్గవ ర్యాంక్ జట్టు మధ్య జరుగుతుంది. రెండవ సెమీ-ఫైనల్ రెండవ, మూడవ ర్యాంక్ జట్ల మధ్య జరగనుంది. కానీ, ప్రపంచకప్ రౌండ్ రాబిన్ ఫార్మాట్ కోట్లాది మంది భారత అభిమానుల హృదయాలకు గాయం చేస్తోంది. దీనితో పాటు, పాయింట్ల పట్టికలో భారత్ అగ్రస్థానంలో ఉండటంతో మరింత షాక్ తగులుతోంది. ఇప్పటివరకు, వన్డే ప్రపంచకప్‌ను రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో రెండుసార్లు ఆడారు. ఇది 2023లో మూడవసారి నిర్వహిస్తున్నారు. ఈ టోర్నమెంట్‌ను 1992లో మొదటిసారిగా ఈ ఫార్మాట్‌లో నిర్వహించారు. 2019లో రెండోసారి ఈ ఫార్మాట్‌ని స్వీకరించారు. అయితే, టోర్నీ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లోకి వెళ్లాక.. పాయింట్ల పట్టికలో నంబర్‌వన్‌గా ఉన్న జట్టు కష్టాల్లో పడింది. అంటే ఆ జట్టు టైటిల్ గెలవలేకపోయింది. ఇది భారతీయ అభిమానులకు నిజంగా భయానకంగా మారింది. ఎందుకంటే 2023 ప్రపంచ కప్‌లో, లీగ్ దశలో భారత జట్టు అన్ని మ్యాచ్ పాయింట్ల పట్టికలలో అగ్రస్థానంలో నిలిచింది.




1992లో తొలిసారిగా వరల్డ్ రౌండ్ రాబిన్ ఫార్మాట్ జరిగింది. పాయింట్ల పట్టికలో న్యూజిలాండ్ అగ్రస్థానంలో ఉంది. కానీ నంబర్ వన్ కివీస్ జట్టు సెమీస్‌లో పాకిస్థాన్ చేతిలో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఆ తర్వాత, 2019 టోర్నమెంట్‌లో రెండోసారి రౌండ్ రాబిన్ ఫార్మాట్ వచ్చినప్పుడు, టీమ్ ఇండియా పాయింట్ల పట్టికలో నంబర్ వన్ స్థానంలో ఉంది. అయితే సెమీ-ఫైనల్స్‌లో న్యూజిలాండ్ చేతిలో భారత్ ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఇప్పుడు 2023లో కూడా, టీమ్ ఇండియా మరోసారి పాయింట్లలో మొదటి స్థానంలో ఉంది. ప్రస్తుత టోర్నమెంట్ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో నిర్వహిస్తున్నారు.

### సెమీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌తో పోరు..

2019 టోర్నమెంట్‌లో కూడా, భారత జట్టు న్యూజిలాండ్‌తో సెమీ-ఫైనల్ మ్యాచ్ ఆడింది. ఇందులో మెన్ ఇన్ బ్లూ ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఇప్పుడు మరోసారి కివీస్ జట్టు సెమీస్‌లో భారత్‌తో తలపడనుంది.

# మహిళలకు మీరిచ్చే గౌరవమిదేనా ? ఐష్‌పై పాక్ క్రికెటర్ అసభ్యకర కామెంట్స్.. నవ్వుతూ చప్పట్లు కొట్టిన అఫ్రిదీ

2023 వన్డే ప్రపంచకప్‌లో పాకిస్థాన్ క్రికెట్ జట్టు పేలవ ప్రదర్శనతో ఇంటి దారి పట్టింది. బాబర్ అజామ్ సారథ్యంలోని ఆ జట్టు కనీసం సెమీ ఫైనల్‌కు కూడా అర్హత సాధించలేక ఐదో స్థానంలో నిలిచింది.

ఆ జట్టు 9 మ్యాచ్‌లలో 4 మాత్రమే గెలిచింది. ఆఫ్ఘనిస్తాన్ వంటి చేతిలో కూడా ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. బాబర్ సేన వరుసగా 4 మ్యాచ్‌ల్లో ఓడిపోవడమే కాకుండా ప్రపంచకప్ చరిత్రలో 5 మ్యాచ్‌ల్లో ఓడిన తొలి పాక్ జట్టుగా నిలిచింది. దీంతో ఆ జట్టుపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. బాబర్ కెప్టెన్సీపై ఇతర ఆటగాళ్ల ప్రదర్శనపై మాజీ క్రికెటర్లు, అభిమానులు మండిపడుతున్నారు. తాజాగా ఇదే విషయంపై ఒక టీవీ చర్చలో మాట్లాడిన పాక్ మాజీ క్రికెటర్ అబ్దుల్ రజాక్ దీనికి ఏ మాత్రం సంబంధం లేని ఐశ్వర్యారాయ్ ప్రస్తావన






తీసుకొచ్చాడు. ఆమెపై అసభ్యకర కామెంట్లు చేశాడు. ఇక రజాక్ వ్యాఖ్యలకు వంత పాడుతూ అతని పక్కనే ఉన్న షాహిద్ అఫ్రిది, ఉమర్ గుల్, సయీద్ అజ్మల్ అయితే నవ్వుతూ మరీ చప్పట్లు కొట్టారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. పాక్ క్రికెటర్ల దిగజారుడుతనానికి ఇది మరో నిదర్శనం అంటూ అభిమానులు, నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు.

